సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 4 అక్టోబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 304
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం శు.విదియ రా.2.48 వరకు, చిత్త సా.5.32, వర్జ్యం రా.11.41 నుంచి 1.27 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.02 వరకు తిరిగి మ.12.09 నుంచి 12.55 వరకు

## హర్యానాలో
# హ్యాట్రిక్ తథ్యం

- కాంగ్రెస్ ఎప్పటికీ సుస్థిరత ఇవ్వలేదు
- ఎన్నికల ప్రచారం ముగింపు సభలో ప్రధాని మోడీ
- హర్యానాలో ముగిసిన ఎన్నికల ప్రచారం
- 5న మొత్తం 90 స్థానాల్లో పోలింగ్
- 8న ఫలితాల వెల్లడి

హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం తథ్యమని ప్రధాని నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ముగియడానికి రెండు గంటలకు ముందు ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. అవినీతి, కులతత్వం, మతతత్వం, ఆశ్రిత పక్షపాతానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ప్రధాని మోడీ అన్నారు. హర్యానాలో పర్యటిస్తున్నానని, ప్రజలు మూడోసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను అంగీకరించబోమని మోడీ ఎక్స్ వేదికగా ట్వీట్లు చేశారు.



6 లో

## ప్రతి పేదవాడికి
# రేషన్‌కార్డు

- అన్ని సంక్షేమ పథకాలకు ఒకటే కార్డు
- అన్ని చోట్ల అధ్యయనం చేసి డిజిటల్ కార్డును రూపొందించాం
- 30 శాఖల దగ్గర సమాచారాన్ని క్రోడీకరించి ఫ్యామిలీ డిజిటల్ కార్డులో పొందుపరిచాం
- ఒక్క క్లిక్‌తో లబ్దిదారుల సమాచారం అంతా తెలుస్తుంది
- ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించే లక్ష్యంతో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని సంక్షేమ పథకాలకు ఒకటే కార్డు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గురువారం సికింద్రాబాద్‌లోని హాకీ గ్రౌండ్స్‌లో "ఫ్యామిలీ డిజిటల్ కార్డ్‌ల" పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. తెలంగాణలో నేటినుంచి డిజిటల్ కార్డుల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఏకీకృత పెన్షన్ అమలుకు
# కేంద్రం సన్నాహాలు



6 లో

- ఈనెలలోనే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం
- గత ఆగస్టు 24న పథకాన్ని ప్రకటించిన కేంద్రం
- 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులతో పాటు 90 లక్షల మందికి లబ్ది
- కొత్త సర్వీస్ రూల్ బుక్ సిద్ధం చేస్తున్న కేంద్రం

## హిమాచల్ ఆర్థిక పరిస్థితే
# తెలంగాణకు

- ఆర్ఆర్, ఆర్జీ టాక్స్ వసూలు చేస్తున్నారు
- పేదల పై కన్నేసి వాళ్ళ ఇళ్లను కూల్చి వేయడం అత్యంత దారుణం
- రేవంత్ రెడ్డి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



3 లో

హిమాచల్ ప్రదేశ్ ఆర్థిక పరిస్థితే తెలంగాణలో రాబోతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన సినీ నటుడు శివ కృష్ణ కుమారుడు చేరారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి లు రాజకీయాలను దిగజార్చారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకటిన్నర నెలల పాటు జమ్మూ కాశ్మీర్ ఎన్నికల పనిలో ఉన్నానని తెలిపారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన పేదల సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు. పేదల కోసం చేసింది ఏమీలేదు ఈ ప్రభుత్వం అన్నారు. పేదల పై కన్నేసి వాళ్ళ ఇళ్లను కూల్చి వేయడం అత్యంత దారుణమని తెలిపారు.


## ఈశా ఫౌండేషన్‌కు
# సుప్రీంకోర్టులో ఊరట



6 లో

- మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై స్టే
- మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నారంటూ మద్రాస్ హైకోర్టు ఆగ్రహం
- మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఈశా ఫౌండేషన్
- తదుపరి చర్యలు తీసుకోవద్దని స్టే ఇచ్చిన సుప్రీం కోర్టు
- విచారణ ఈనెల 14కు వాయిదా

## అంతా ఇంతే!




మొత్తానికి భలే పజిల్ పెట్టారు సార్

## గిరిజనులకు మెరుగైన
# వైద్య సేవలు అందించాలి



2 లో

- వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని అస్పత్రులను బలోపేతం చేయాలి
- ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఐటీడీఏ పరిధిలో నివసించే చెంచులు, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్యా, ఆరోగ్య శాఖ పరిధిలోని అస్పత్రులను బలోపేతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

## పోషకాహారం మనిషికి
# అమృతం లాంటిది

- గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల్లో పోషణ లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది
- అంగన్వాడీ ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.

పోషకాహారం మనిషికి అమృతం లాంటిదని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల్లో పోషణ లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నందున అంగన్వాడీ ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలను కోరారు. గురువారం మంగపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో "పోషణ్ - మా" సంబరాల జిల్లా స్థాయి ముగింపు వేడుకల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




2 లో

## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు



6 లో

- రైల్వే ఉద్యోగులకు బోనస్
- 5భాషలకు ప్రాచీన హెూదా
- రైతుల ఆదాయం పెంచే ఆహార భద్రత కోసం పీఎం రాష్ట్ర వికాస్ యోజన
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడి

కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైల్వే ఉద్యోగులకు బోనస్ ప్రకటించడంతో పాటు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబిల్ ఆయిల్-ఆయిల్ సీడ్స్‌కు ఆమోదం తెలిపింది. రాబోయే ఆరేళ్లలో నూనెగింజల ఉత్పత్తికి రూ.10,103 కోట్లు ఖర్చు చేయనుంది. వంట నూనె దిగుమతులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది.

# కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ ఫైర్

● బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం ఆయనే ● ఇప్పటికైనా ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి ● మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ ఫైర్ అయ్యారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని మాపై పిచ్చి రాతలు రాయిస్తున్నారని, పదవి కాంక్షతో కేసీఆర్ ని కేటీఆర్ ఏదో చేశాడన్న ప్రచారం జరుగుతుందని ఆమె ధ్వజమెత్తారు. కేటీఆర్ సీఎం అనుకుని పనికిమాలిన నిర్ణయాలు తీసుకున్నారని, బీఆర్ఎస్ ఓడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్ అని ఆమె వ్యాఖ్యానించారు. కేటీఆర్ ఇప్పటికైనా ఒళ్ళు దగ్గరపెట్టుకో అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ రోజు వచ్చి మళ్ళీ కేసీఆర్ కనపడకుండా పోయాడు అని, ఫామ్ హౌస్ లో కేసీఆర్ ఏం చేస్తున్నారో తెలియదన్నారు. గజ్వేల్ లో కేసీఆర్ కనపడటం లేదని పోలీస్ స్టేషన్2 లో ఫిర్యాదు చేస్తామని, ఎంపీ ఎన్నికల్లో సిద్ధిపేట,గజ్వేల్ నియోజకవర్గాల్లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం జరిగిందన్నారు మంత్రి కొండా సురేఖ. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీకి క్రాస్ ఓటింగ్ జరిగిందని, సిసోడియాకి ఇవ్వని బెయిలు ముందుగా కవిత బయటికి వచ్చిందంటే అది చీకటి ఒప్పందమే అని ఆమె అన్నారు.



# ప్రతి పేదవాడికి రేషన్‌కార్డు

● అన్ని సంక్షేమ పథకాలకు ఒకటే కార్డు ● అన్ని చోట్ల అధ్యయనం చేసి డిజిటల్ కార్డును రూపొందించాం ● 30 శాఖల దగ్గర సమాచారాన్ని క్రోడీకరించి ఫ్యామిలీ డిజిటల్ కార్డులో పొందుపరిచాం ● ఒక్క క్లిక్‌తో లబ్ధిదారుల సమాచారం అంతా తెలుస్తుంది ● ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించే లక్ష్యంతో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని సంక్షేమ పథకాలకు ఒకటే కార్డు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గురువారం సికింద్రాబాద్‌లోని హాకీ గ్రౌండ్స్‌లో "ఫ్యామిలీ డిజిటల్ కార్డ్‌ల" పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. తెలంగాణలో నేటినుంచి డిజిటల్ కార్డుల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. 119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. పైలట్ ప్రాజెక్టు కింద మొత్తం 238 గ్రామాలు, డివిజన్లు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈనెల 7 వరకు కుటుంబాల హెల్త్ ప్రొఫైల్‌ను అధికారులు రికార్డు చేస్తారని ముఖ్యమంత్రి అన్నారు. పర్యవేక్షణ కోసం స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. సేకరించిన వివరాల ఆధారంగా డిజిటల్ కార్డులు జారీ ప్రక్రియ ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు . ప్రజలు పదేళ్లుగా ఎన్ని విజ్ఞప్తులు చేసినా గత కేసీఆర్ ప్రభుత్వం స్పందించలేదని.. కానీ ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అందించాలని మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని.. వివిధ రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేశామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్‌లను ప్రవేశపెట్టామన్నారు. "సంక్షేమ పథకాలకు సంబంధించిన వివిధ శాఖల సమాచారం ఈ ఒకే కార్డులో పొందుపరచబడుతుంది.

ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ద్వారా కేవలం ఒక క్లిక్‌తో 30 శాఖల సమాచారాన్ని పొందవచ్చని ప్రభుత్వం నిర్ధారిస్తోంది" అని ఆయన చెప్పారు. అర్హత ఉన్న కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ రక్షణ కవచంగా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు ఇతర సంక్షేమ పథకాలకు కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు పర్యవేక్షణకు ఆర్డీఓ స్థాయి అధికారిని నియమిస్తున్నామని తెలిపారు. "డిజిటల్ కార్డ్ మహిళను కుటుంబ పెద్దగా గుర్తిస్తుంది" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ తప్పిదాలు, అప్పుల కారణంగా రాష్ట్రం మునిగిపోతోందని, ఆ తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతున్న కొద్దీ అప్పులు తీర్చుకుంటున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు.

పదేళ్లుగా అధికారంలో ఉన్నవారు సికింద్రాబాద్ కంటోన్మెంట్ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి భూమిని బదలాయించి కంటోన్మెంట్ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన రేవంత్‌రెడ్డి.. నిరుద్యోగులను పదేళ్లుగా పీడించారని, అందుకే ప్రజలు తమను గద్దె దించారని, ఉద్యోగ నియామకాలు ప్రారంభించామని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్, కలెక్టర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మినిస్టర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వండి

● సీఎం రేవంత్ రెడ్డికి ఆర్జీవీ ట్వీట్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ప్రస్తుత క్యాబినెట్ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై టాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తం విమర్శలతో ముంచెత్తుతుంది. ఒక మహిళా మినిస్టర్ అయి వుండి.. మరో మహిళపై ఇలా అసంబద్ధమైన వాఖ్యలు చేయడం ఏంటని మండిపడుతున్నారు. ట్వీటర్ వేదికగా సినీ ఇండస్ట్రీ మొత్తం మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక దీనిపై తెలుగు సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించారు. ఈ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ట్విట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో వెంటనే ఇన్‌టర్‌ఫేర్ కావాలని కోరారు. ఇలాంటివి జరగకుండా మంత్రి కొండా సురేఖకు ఒక స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాలని ఇండస్ట్రీ తరపునుంచి అడుగుతున్నామని ఆయన అన్నారు. నాగార్జున కుటుంబాన్ని అత్యంత హార్రిబుల్ గా అవమానపరిచిన కొండా సురేఖ కామెంట్లకి నేను షాక్ అయిపోయానని తెలిపారు. తన రాజకీయ ప్రత్యర్థి మీద పగ తీర్చుకోవడానికీ మధ్యలో ది మోస్ట్ రెస్పెక్టెడ్ నాగార్జున ఫ్యామిలీని రోడ్ మీదకి లాగడం ఏ మాత్రం భరించకూడదన్నారు. కేటీఆర్ ని దూషించే క్రమంలో అక్కినేని కుటుంబాన్ని అంత దారుణంగా అవమానించటంలో అర్థమేంటో కనీసం ఆవిడకైనా అర్థమయ్యుంటుందో లేదో నాకర్థమవ్వటంలేదు ? అని ప్రశ్నించారు. తనని రఘునందన్ ఇష్యూ లో ఎవరో అవమానించారనీ అసలు ఆ ఇష్యూతో ఏ మాత్రం సంబంధం లేని నాగార్జున, నాగ చైతన్యలని అంతకన్నా దారుణంగా అవమానించటమేంటి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెబ్‌సైట్లు కూడా ప్రచురించని జుగుప్సాకరమైన నిందలు తనేదో తన కన్నులతో చూసి తన చెవులతో విన్నట్లు కన్ఫర్మేషన్‌తో మీడియా ముందు అరచి చెప్పటం దారుణం అన్నారు. ఒక మినిస్టర్ హోదాలో ఉండి నాగార్జున, నాగ చైతన్యలాంటి డిగ్నిఫైడ్ కుటుంబాన్ని, సమంత లాంటి ఇండస్ట్రీ గర్వించదగ్గ ఒక మహా నటి మీద అంత నీచమైన మాటలనంటాన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ విషయంలో వెంటనే ఇన్‌టర్‌ఫేర్ అయ్యి ఇలాంటివి జరగకుండా ఒక స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాలని ఇండస్ట్రీ తరపునుంచి అడుగుతున్నామని ఆర్జీవీ ట్విట్టర్ ద్వారా కోరారు.

# కొండా సురేఖపై కేసు నమోదు చేస్తాం

● కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నాగ చైతన్య-సమంత విడాకుల గురించి మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. సమంత- అక్కినేని కుటుంబాలు మంత్రి సురేఖ తీరును తప్పు పట్టారు. దాంతో కొండా సురేఖ వెనక్కి తగ్గి.. తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. అయితే ఈ విషయంపై రాజకీయ, సినీ ప్రముఖులు కొండా సురేఖ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందించారు. ఢిల్లీ వేదికగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కొండా సురేఖపై కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖపై డిఫార్మేషన్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొండా సురేఖ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. "మళ్లీ కేసీఆర్ మనకెందుకు. కేసీఆర్ ,కేటీఆర్‌లను ఇగా మర్చిపోండి. వాళ్లకు విశ్రాంతి ఇద్దాం. ప్రజాశాంతి పార్టీని గెలిపించుకుందాం" అని కేఏ పాల్ తెలిపారు. కొండా సురేఖ చట్ట విరుద్ధంగా మాట్లాడారు. కొండా సురేఖకు గత ప్రభుత్వం కాల్ లిస్ట్ ఏమైనా దొరికిందా. తప్పు చేసి క్షమాపణ చెబితే సరిపోతుందా. తెలంగాణ డీజీపీ ఎందుకు కొండా సురేఖను అరెస్ట్ చేయలేదు. కొండా సురేఖను అరెస్ట్ చేయాలి. 72 గంటల సమయం ఇస్తున్నా. కాంగ్రెస్ పార్టీ నుంచి , పదవి నుంచి కొండా సురేఖను తొలగించాలి. మహిళల పట్ల చిత్తశుద్ధి లేకపోయినా కనీసం ఉన్నట్లైనా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాలి. సమంత, నాగార్జున కుటుంబానికి కొండా సురేఖ ఇంటికి వెళ్లి స్వారీ చెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి గర్వం ఎక్కువ అయిపోయింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీక్రెట్‌గా ఎందుకు అదానిని కలిశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో యువత పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. ప్రజలు కేసీఆర్, కేటీఆర్‌ను మర్చిపోవాలి. ప్రజాశాంతి పార్టీకి అధికారం ఇవ్వాలి. కొండా సురేఖను అనర్హత వేటు వేయాలని కోర్టులో పిటిషన్ వేస్తా. తిరుపతి లడ్డూ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరపాలి. తిరుపతిని కేంద్ర పాలిత ప్రాంతం లేదా ప్రత్యేక రాష్ట్రం చేయాలి. లడ్డూ వివాదంపై రాజకీయ నాయకులు మాట్లాడకుండా ఆర్డర్ ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశా. మధ్యాహ్నం 3:30గంటలకు కోర్టులో వాదనలు వినిపిస్తా. కొండా సురేఖతో రేవంత్ రెడ్డే మాట్లాడించాడేమో. హైడ్రాపై వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి రేవంత్ రెడ్డే మాట్లాడించాడేమో అనిపిస్తుంది. దీనిపై విచారణ జరపాలి" అని కేఏ పాల్ అన్నారు.

## పోషకాహారం మనిషికి
# అమృతం లాంటిది

● గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల్లో పోషణ లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది
● అంగన్వాడీ ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పోషకాహారం మనిషికి అమృతం లాంటిదని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల్లో పోషణ లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నందున అంగన్వాడీ ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలను కోరారు. గురువారం మంగపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో "పోషణ్ - మా" సంబరాల జిల్లా స్థాయి ముగింపు వేడుకల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమాజం ఎంత నాగరికంగా అభివృద్ధి చెందుతున్నదో, అంతగా కలుషితం అవుతున్నదని, ఈ సృష్టిలో కలుషితం కానీ పదార్థం ఏమైనా ఉంటే అవి కేవలం తల్లి పాలు మాత్రమే అని అన్నారు. అంత స్వచ్ఛమైన తల్లి పాలు, ముఖ్యంగా ముర్రుపాలు బిడ్డకు అమృతం వంటివని, అవి బిడ్డకు నిండు నూరేళ్ళ భవిష్యత్తును ఇసాయని అన్నారు. ములుగు జిల్లా అత్యధికంగా మారుమూల గ్రామాల గిరిజన గూడేలను కలిగి ఉన్నదని, ఈ ప్రాంతాల్లోని అత్యధిక జనాభాకు ఆరోగ్యపరమైన అక్షరాస్యత చాల ముఖ్యం అని అభిప్రాయ పడ్డారు. తల్లి పాల ప్రాముఖ్యత, చక్కని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం లో పౌష్టికాహారం గొప్పదనం గురించి ఐసీడీఎస్ ద్వారా ఈ నెల రోజులు పోషణ మా సంబరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. గ్రామ స్థాయిలో అంగన్వాడీలు గృహ సందర్శన చేసి ప్రభుత్వం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వారు మాత్రమే వివియోగించుకునేలా వాటి ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా నాణ్యమైన పౌష్టికాహారం తో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను 6 సం. ల లోపు వయస్సున్న చిన్నారులకు అందిస్తుందని అన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు ప్రతీ రోజూ పంపడం వల్ల అక్కడ కృత్యాల రూపంలో బోధించే విద్య ద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందని అలాగే పౌష్టికాహారం ద్వారా వారు ఆరోగ్యవంతంగా తరవుతారని తల్లితండ్రులకు సూచించారు. జిల్లాలో మరియు రాష్ట్రం లో లోప పోషణతో ఉన్నట్లుగా గుర్తించిన శిశువులను తప్పనిసరిగా సాధారణ స్థాయికి వచ్చేలా చొరవ చూపాలని ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. ములుగు జిల్లాలో రక్త హీనత, పోషకాహార లోపం అన్న పదాలు వినపడని రీతిలో గర్భిణీస్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యం మెరుగు పడాలని, దేశానికే ఆదర్శవంతంగా మన జిల్లాను నిలపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో అందించాలని, నాణ్యమైన సరుకులను మాత్రమే అందించాలని, సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో సేమ్, మామ్ లుగా గుర్తించిన చిన్నారుల పైన ప్రత్యేకదృష్టి నిలిపి వారిని సాధ్యమైనంత త్వరగా సాధారణ స్థాయికి తీసుకురావాలని సూచించారు. అనంతరం 13 మంది గర్భిణీ స్త్రీలకు మంత్రి చేతులమీదుగా సామూహిక సీమ తాలు నిర్వహించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

**అంతకుముందు మండలం కేంద్రంలో**

52 లక్షల నిధులతో బస్ స్టేషన్ నిర్మాణము పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఆర్టీసీ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారి తుల రవి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, ఐసిడిఎస్, సిడిపిఓ లు ప్రేమలత, మల్లీశ్వరి, ముత్తమ్మ, ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది ఇమ్మాన్యుయెల్, శ్రావణి, వీరేంద్ర, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అత్యవసర సేవలు అందించిన ఎల్ఐసి

● పరిశ్రమల ఏర్పాటు నుండి మొదలు ప్రాజెక్టులు నిర్మించేంతవరకు సహకారం ● ఎల్ఐసి రంగంలో ప్రజలకు సేవలు అందించినందుకు ఏజెంట్లుగా గర్వంగా ఉంది ● హెచ్‌డిసి ఇండియా సెక్రెటరీ జనరల్ ఎస్.బి. శ్రీనివాసచారి ● బోల్మనెంట్ ఫండ్ చైర్మన్ షేక్ షాజహాన్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశా నికి ఆర్థిక పరిపుష్టి అందించడంతో పటు దేశ అభివృద్ధిలో ఎల్ఐసి కీలక పాత్ర పోషించిందని లియోఫీ ఇండియా సెక్రెటరీ జనరల్ ఎస్. బి. శ్రీనివాసచారి అన్నారు. హైద రాబాదులో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1964 లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటుతో దేశానికి ఎనలేని సేవలు అదించిన విషయాన్ని గుర్తు చేశారు. గత 60 ఏళ్లుగా ఎల్ఐసి ఏజెంట్లుగా దేశంలో ఉన్న పౌరులను చైతన్య పరుస్తూ వారి జీవనశైలిని మెరు గుపరిచేందుకు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో భాగంగా ఎల్ఐసి పాలసీలు చేయించడం ద్వారా వారి ఇబ్బందులను ఆపదలో ఉన్న వారిని ఆపద్బాంధవులా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కుటుంబం జీవితంలో కుటుంబ యజమాని ముఖ్యమని అలాంటి వ్యక్తి లేకుండా పోతే ఆ కుటుంబం అధోగతి అవుతుందని తద్వారా ఆ కుటుంబంలోని జీవితాలు అన్యాయం గురి అవుతా యని, అలాంటి పరిస్థితులను అధిగమించడానికి ఎల్ఐసి ఏజెంట్ పాలసీలు చేయించి కుటుంబ పెద్ద కు ఎలాంటి అవాంతరమైన జరిగితే ఇన్సూరెన్స్ సదుపాయం ఇప్పించడంలో ఉన్న ఆనందం మరేముంటుందన్నారు. అదేవిధంగా నీటి బొట్టు బొట్టు కలసి సముద్రంలా తయారైన వనరులను దేశ ఆర్థిక స్థితిగతులను మార్చడానికి ఎల్ఐసి పాలసీల డబ్బు ఎంతగానో ఉపకరిస్తుంది అన్నారు. 60 ఏళ్లుగా ఎల్ఐసి ఏజెంట్లు చేస్తున్న కృషి ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. పొలిటికల్ బెన్మోనెంట్ ఫండ్ చైర్మన్ షేఖ్ షాజహాన్ మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్లుగా ప్రారంభమైన ప్రతి ఏజెంట్ జీవన శైలి సమాజానికి ఎంతగానో సేవలు అందించడంలో ఎల్ఐసి ఏజెంట్లు ముందు ఉండడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్ల పాత్ర ఈ దేశ అభ్యున్నతిలో కీలకమని కొనియాడారు. ఎల్ఐసి ఏజెంట్లకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో అభివృద్ధిని కాంక్షించే ఎల్ఐసి ఏజెంట్లు వారు చేయించిన పాలసీదారులకు ఎనలేని సేవలందించి సమాజానికి దిక్సూచిగా ఉన్నారని అన్నారు. దేశ ఆర్థిక పరిపుష్టి తోపాటు అభివృద్ధిలో సైతం ఎల్ఐసి ముందుండడం అందులో మనందరం పనిచేయడం పూర్వజన్మ సుకృతంగా భావించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ డి సి అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి సుదర్శనం, కోశాధికారి సీనయ్య, సింగారపు శ్రీనివాస్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వెంకటేశం, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు మెరుగైన
# వైద్య సేవలు అందించాలి

● వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని ఆస్పత్రులను బలోపేతం చేయాలి
● ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన : మంత్రి దామోదర రాజనర్సింహ




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఐటీడీఏ పరిధిలో నివసించే చెంచులు, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్యా, ఆరోగ్య శాఖ పరిధిలోని అస్పత్రులను బలోపేతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ పరిధిలో నివసించే చెంచు లకు,గిరిజనులకు అందుతున్న వైద్య సేవలపై గురువారం హైదరాబాద్ లోని దామోదరం సంజీవయ్య భవన్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో,ఐటిడిఎ పరిధిలోని ఉట్నూరు, భద్రాచలం, ఏటూరు నాగారం, మున్ననూరు లతో పాటు ఇతర జిల్లాలలో ఉన్న గిరిజనులకు,చెంచులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఏర్పాటు చేయాలని,ఉన్నత స్థాయి సమీక్షలో ..మంత్రి రాష్ట్ర గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ ల అధికారులకు దిశ నిర్దేశం చేశారు.సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి చెంచు పెంట,గిరిజన గూడెం లో నివసించే ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా కార్యాచరణను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారుల ఆదేశించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు, చెంచులకు మెరుగైన వైద్యం అందించేందుకు భాగస్వామ్యం కావాలన్నారు.

**ఈ సమీక్షలో ఐటీడీఏ పరిధిలో వైద్య సేవల బలోపేతంపై అధికారులతో చర్చించారు.**

పలు ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించారు. భౌగోళికంగా ఐటీడీఏ పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో ..అరగంట లోపే వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులకు చేరుకునేలా కార్యాచరణను రూపొందించాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మెరుగైన వైద్య సేవలను అందించేందుకు భౌగోళికంగా నెట్వర్క్ కలిగి ఉండేలా అవసరమైనా చోటా కొత్తగా ఆరోగ్య ఉప కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఐటీడీఏ పరిధిలోని ఆసుపత్రులలో సిబ్బంది డాక్టర్లు మందులు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ (ఈడిడి) కంటే వారం ముందు గర్భిణీలను ఆసుపత్రికి తరలించి వారిని బర్త్ వెయిటింగ్ రూమ్ లలో ఉంచేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాలలో స్థానిక గిరిజన భాష తెలిసిన సిబ్బందిని నియమించాల న్నారు. తద్వారా వారి సమస్యలను విని పరిష్కరించేందుకు దోహదపడుతుందన్నారు. అటవీ ప్రాంతంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల లో వైద్య సేవలు అందించేందుకు బైక్ అంబులెన్స్ ను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐటీడీఏ ప్రాంతాలలో సీజనల్ వ్యాధుల నివారణ పై మంత్రి చర్చించారు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గిరిజన వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం సీజన్ వ్యాధులు ముందస్తు తీసుకున్న జాగ్రత్తల వల్ల తగ్గుముఖం పట్టాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చేపడుతున్న వైద్య సేవల పట్ల ఐటీడీఏ పరిధిలో నివసిస్తున్న చెంచులు, గిరిజనులకు అవగాహన కలిగేలా ఐటీడీఏ అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష లో గిరిజన శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, హెల్త్ సెక్రటరీ డా. క్రిస్టినా జడ్ ఫ్యామిలీ హెల్త్ కమిషనర్ ఆర్వి కర్ణన్, టీజీ ఎంఎస్ఐడిసి ఎండి హేమంత్ వాసుదేవ్ రావు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ప్రజా ఆరోగ్య శాఖ సంచాలకులు డా. రవీంద్రా నాయక్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్ల తుది జాబితా
# ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేసింది. ఇందు కోసం తాజాగా పంచాయతీల ఓటర్ల తుదిజాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలోని 12,867 గ్రామ పంచాయతీల్లో 1,13,722 వార్డులు ఉండగా వాటిల్లో 1,67,33,584 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొంది. పంచాయతీ ఓటర్లలో 82,04,518 మంది పురుషులు ఉండగా మహిళా ఓటర్లు 85,28,573 మంది, ఇతరులు 493 మంది ఓటర్లు ఉన్నట్లు స్పష్టం చేసింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 10,42,545 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 64,397 మంది ఓటర్లు ఉన్నారు.

## కొండా సురేఖపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు టాలీవుడ్‌లోని పలువురు హీరోయిన్లపై తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తెలంగాణ మంత్రి కొండా సురేఖపై ఆ పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అందులోభాగంగా గురువారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు ఫిర్యాదు చేశారు. కాగా..మంత్రి బుధవారం చేసిన ఈ వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని వారు విమర్శించారు.

ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేసిన కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు.

## జర్నలిస్టు చిలుక ప్రవీణ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న జర్నలిస్టులపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. తాజాగా జర్నలిస్టు చిలుకా ప్రవీణ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారు. కాగా, కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడ్డ జర్నలిస్టు చిలుక ప్రవీణ్‌ను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పరామర్శించారు.

హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రవీణ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు చిలుక ప్రవీణ్‌పై దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖండించారు.



# ఉద్యోగుల తొలగింపుపై వెనక్కి తగ్గిన స్టీల్ ప్లాంట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఓవైపు రచ్చ కొనసాగుతుండగానే.. మరోవైపు 4200 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపుకు యాజమాన్యం సిద్ధమైంది. ఈ మేరకు వారికి క్లారిటీ కూడా ఇచ్చేసింది. దీంతో కార్మికులు మరోసారి రోడ్డెక్కారు. వీరికి నిన్న సంఘీభావం ప్రకటించిన ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల.. సీఎం చంద్రబాబుకు డెడ్ లైన్ పెట్టారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపును అడ్డుకోకపోతే అక్కడే నిరసన దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ నుంచి ఇవాళ ఓ ప్రకటన వచ్చింది. స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న 4200 మంది కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపు నిర్ణయంపై యాజమాన్యం వెనక్కి తగ్గింది.

దీంతో స్టీల్ ప్లాంట్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ వైఎస్ షర్మిక ఓ ప్రకటన విడుదల చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపుపై స్టీల్ ప్లాంట్ వెనక్కి తగ్గడాన్ని ఆమె స్వాగతించారు. ఇది కాంగ్రెస్ పార్టీ విజయం అన్నారు. దీక్షకు దిగుతానని తాను చేసిన హెచ్చరికల వల్లే స్టీల్ ప్లాంట్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ కార్మికులకు షర్మిల ఓ మాట కూడా ఇచ్చారు. తాము పెట్టిన 48 గంటల గడువుకి దిగివచ్చి , యాజమాన్యం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని,

విశాఖ స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 4200 మంది కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ విజయమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మీ పక్షమని, మీకోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని కార్మికులకు ఆమె తెలిపారు. ఇవాళ కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన పోరాడి గెలిచామని, ఇదే స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిద్దామన్నారు. మోడీ మెడలు వంచి మన ఆత్మగౌరవం విశాఖ ఉక్కును పరిరక్షించుకుందామని వారికి పిలుపునిచ్చారు.

# నేడు శ్రీవారికి పట్టు వస్త్రాలు

● ధ్వజారోహణం కార్యక్రమంలో సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (CM Nara Chandrababu Naidu) శుక్రవారం తిరుమలకు (Tirumala) వెళ్లనున్నారు. ఈ సందర్భంగా సతీ సమేతంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు (Silk Cloths)సమర్పించనున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు బయలుదేరతారు. రాత్రి 9 గంటలకు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. రాత్రికి తిరుమలలోనే బస చేస్తారు. కాగా శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం జరిగే ధ్వజారోహణం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఉండవల్లి నుంచి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి గన్నవరం విమానాశ్రయం చేసుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి 5.30 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమల చేరుకుంటారు. పద్మావతి అతిథిగృహంలో కొంతసేపు విశ్రాంతి తీసుకుని రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారు. అనంతరం మాఢవీధుల్లో జరిగే పెద్దశేష వాహన సేవలో పాల్గొంటారు. రాత్రి 9.20 గంటలకు పద్మావతి అతిథిగృహం చేరుకుని రాత్రికి అక్కడే బసచేస్తారు. శనివారం ఉదయం 7.35 గంటలకు పాంచజన్యం వెనుక నిర్మించిన వకుళమాత నూతన కేంద్రీయ వంటశాలను ప్రారంభిస్తారు. అనంతరం 9 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి బయలుదేరి హైదరాబాద్ వస్తారు. కాగా తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరగనుంది. దీనిలో భాగంగా ఈరోజు సాయంత్రం ఆలయంలో సేనాధిపతిని సుందరంగా అలంకరించి విశేష సమర్పణ కావిస్తా రు. అనంతరం రాత్రి 7 గంటలకు మాడవీధులగుండా ఊరేగింపు నిర్వహిస్తా రు. తర్వాత రంగనాయక మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. యాగశాలలో అర్చకస్వాములు కైంకర్యాలు నిర్వహించి అంకురార్పణ(బీజవాపం) నిర్వహిస్తా రు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఇక, శుక్రవారం సాయంత్రం 5.45 నుంచి 6 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనాలతో వాహన సేవలు ప్రారంభంకానున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు కంకణ భట్టాచార్యులుగా గోవిందాచార్యులు వ్యవహరిస్తారు.

# కల్తీ నెయ్యి లో నిజాలు వెలుగులోకి వస్తాయి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ¦ (Former CM YS Jaganmohan Reddy) పాలనలో టీటీడీకి (%ఋణూ%) సరఫరా చేసిన కల్తీ నెయ్యి అంశంలో నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ (TDP National Spokesperson Kommareddy Pattabhiram) అన్నారు. గురువారం మీడియాతో ... ఏఆర్ ఫుడ్స్ కంపెనీకి (AR Foods Company) నెలకు వెయ్యి టన్నుల నెయ్యి సరఫరా చేసే కెపాసిటీ లేదని టీటీడీ టెక్నికల్ టీమ్ నవంబర్ 8, 2023న తేల్చిందన్నారు. ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెలకు ఉత్పత్తి చేసే నెయ్యి కేవలం రూ.16 టన్నులు మాత్రమేనని టీటీడీ టెక్నికల్ కమిటీ నిర్ధారించిందని తెలిపారు. ఇలాంటి కంపెనీ నెలకు వెయ్యి టన్నుల నెయ్యిని ఎలా సరఫరా చేయగలదో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఆర్ ఫుడ్స్‌పై ప్రశ్నలు. ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెయ్యి స్టోరేజి ట్యాంకు కెపాసిటీ కేవలం 6 టన్నులని వెల్లడించారు. 6 టన్నుల నెయ్యితో 16 టన్నుల కెపాసిటీ గల లారీలను ఏఆర్ ఫుడ్స్ ఎలా నింపగలదని ప్రశ్నించారు. ఏఆర్ ఫుడ్స్ నుంచి నెయ్యితో బయలుదేరిన లారీలు 500 కిలోమీటర్ల దూరాన్ని వారం నుంచి 9 రోజులు ప్రయాణం చేయడం ఏంటని నిలదీశారు. ఏఆర్ ఫుడ్స్‌కు అంత నెయ్యి సరఫరా చేసే కెపాసిటీ లేక నెయ్యి కల్తీ చేసి, సరఫరా చేసేందుకే ఇన్ని రోజుల సమయం పట్టిందని ఆరోపించారు. శ్రీవారి ప్రసాదాలకు వాడే నెయ్యిలో కూడా వైసీపీ నేతలు దోపిడీ చేసేందుకు ఏఆర్ ఫుడ్స్ డెయిరీని అడ్డుపెట్టుకున్నారని ఆధారాలు నిరూపిస్తున్నాయని మండిపడ్డారు. అందుకే సిట్.. టీటీడీ టెక్నికల్ టీమ్ రిపోర్టులను కూడా ట్విట్టర్, ఇతర సోషల్ మీడియాలో జగన్ పోస్టు చేయాలన్నారు. సత్యమేవ జయతే అని చెబుతున్న జగన్.. తాము చూపించే ఆధారాలను ప్రజలకు చూపించగలరా అని ప్రశ్నించారు. రూ.39 కోట్ల నెయ్యి కాంట్రాక్టులో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, వాళ్లకు సపోర్ట్ చేసే అధికారులు పాపాలు చేశారని విమర్శించారు. వైసీపీ చేసిన పాపాలను నిగ్గు తేల్చడానికి కూటమి ప్రభుత్వం సిట్ వేసిందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో త్వరలోనే నెయ్యి కల్తీకి పాల్పడిన దుర్మార్గులను ప్రజల ముందు నిలబెడతామని స్పష్టం చేశారు

# తిరుమలకు భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్

**సాధారణ భక్తులకు ప్రాధాన్యత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మిగలిన రోజుల్లో కంటే.. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు అధికంగా తిరుమలకు వెళ్తుంటారు. పైగా దసరా సెలవులు కూడా ఈ సమయంలో కలిసివస్తాయి. పిల్లలతో సహా కుటుంబమంతా.. ఆ వెంకన్న దేవుడిని దర్శించుకునేందుకు పయనమవుతారు. ఈ క్రమంలో తిరుమలకు వచ్చే భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఒక్కరోజులోనే దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేశామని, అదేరోజున వాహనసేవల్లో కూడా పాల్గొనవచ్చని తెలిపారు టీటీడీ ఈఓ శ్యామలరావు.

**గరుడసేవకు 2 లక్షల మంది** వీఐపీ సిఫార్సు దర్శనాలు, ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. స్వయంగా వచ్చే వీఐపీలకు మాత్రమే దర్శనాలు ఉంటాయని, గరుడసేవ రోజున (అక్టోబర్ 8) వీఐపీ దర్శనాలు కూడా రద్దు చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యమిచ్చినట్లు మరోమారు చెప్పారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక ప్రవేశ దర్శనాల నిమిత్తం ఆన్లైన్లో 1.32 లక్షల టికెట్లను ఇచ్చినట్లు తెలిపారు. అలాగే నేరుగా సర్వదర్శనానికి వచ్చేవారికి రోజుకు 24 వేల దర్శనం టికెట్లను ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. వాహన సేవల్లో రోజుకు 80 వేల మంది భక్తులు పాల్గొంటారని, గరుడవాహన సేవ రోజున లక్షమంది భక్తులు దర్శనానికి వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. సుమారు 2 లక్షల మంది ప్రత్యక్షంగా గరడవాహన సేవను వీక్షించేలా గ్యాలరీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తిరుమలకు వచ్చే భక్తులకు అన్న, పానీయాల కొరత లేకుండా చూస్తామన్నారు.

**కరెంట్ బుకింగ్ కే ప్రాధాన్యం** ప్రస్తుతం తిరుమలలో 6200 గదులు అందుబాటులో ఉండగా.. వీలైనంత వరకూ కరెంట్ బుకింగ్ ద్వారానే గదులను కేటాయిస్తామని తెలిపారు. వీఐపీలకు మరో 1300 గదులు ప్రత్యేకంగా ఉన్నట్లు చెప్పారు. సుమారు 40 వేల మందికి వసతి ఏర్పాట్లను చేసినట్లు టీటీడీ ఈఓ శ్యామలారావు పేర్కొన్నారు. అలాగే విష్ణునివాసం, శ్రీనివాసం, పద్మావతి, ఇతర వసతి గృహాలలోనూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 1 గంట వరకూ తరిగొండ వెంగమాంబ సత్రంలో నిత్యాన్నదానం జరుగుతుందని, మిగతా ప్రాంతాల్లోనూ అన్నదానం నిర్వహిస్తామని ఈఓ తెలిపారు.

# త్వరలో వంశధార రెండవ దశ పూర్తి

● ఎడమ కాలువ ఆధునికరిస్తాం ● సిఆర్ఎం పట్నాయక్ విగ్రహ ఆవిష్కరణ సభలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా జీవనాడి వంశధార ప్రాజెక్టు రెండవ దశను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తి చేస్తామని, అలాగే ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువను ఆధునికరిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. వంశధార ప్రాజెక్టు రూపశిల్పి స్వర్గీయ సిఆర్ఎం పట్నాయక్, అలాగే మోక్షగుండం విశ్వేశ్వరయ్యల విగ్రహావిష్కరణ సందర్భంగా జిల్లా కేంద్రంలోని వంశధార కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడారు. త్వరలోనే నాగావళి వంశధార నదుల అనుసంధానాన్ని కూడా పూర్తి చేస్తామని, తాను పార్లమెంటుగా సభ్యుడుగా పార్లమెంట్లో ఈ అంశాన్ని ప్రస్తావించానని, వీటిని పూర్తిచేసే బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ నిధులైనా, కేంద్రం నిధులైనా తీసుకొని వస్తామని పేర్కొన్నారు. నేరడి బ్యారేజ్ కి సంబంధించి ఒడిస్సా తో ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఒడిశా ముఖ్యమంత్రిని కలిసేలా ఏర్పాటు చేసి రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందులు లేకుండా నేరడి బ్యారేజ్ ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సిఆర్ఎం పట్నాయక్ లాంటి మహోన్నత వ్యక్తులను భగవంతుడు ఈ సమయంలో పుట్టించకపోతే శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు అనేది మనం ఎప్పుడు చూసిండే వాళ్ళం కాదేమోనని, ఒకరకంగా శ్రీకాకుళం లాంటి జిల్లా వెనుకబడిందని తరచు మనం చెబుతుంటామని, కానీ దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా వెనుకబడిన ప్రాంతాలలో నీటి కొరత ఉంటుందని, మన రాష్ట్రంలో కూడా రాయలసీమ లాంటి జిల్లాలు, ఎంతో కొంత నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. మన జిల్లాలో బ్రహ్మండమైన నాగావళి, వంశధార లాంటి జీవ నదులు ఉన్నాయని అయినప్పటికీ మనం ఇంకా వెనుకబాటుతనం గురించి మాట్లాడుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నీటిపారుదల వల్లనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సిఆర్ఎం పట్నాయక్ గురించి వారి కుటుంబ సభ్యులు మాట్లాడినప్పుడు ఉద్యోగికి తన జీవితంలో పదవి విరమణ ఉంటుంది కానీ సర్వీస్ నుంచి, మనసు నుంచి ఎప్పుడూ పదవి విరమణ ఉండదని అన్నారు. సిఆర్ఎం పట్నాయక్ లాంటి ఆణిముత్యాలు ముత్యాలు అడుగడుగునా మన జిల్లాలో చాలామంది ఉన్నారని, అది మన అందరం కూడా శ్రీకాకుళంలో పుట్టినటువంటి అందరూ అదృష్టమని గర్వకారణం అని అలాంటి మహనీయులు అందించిన మార్గదర్శకత్వంలో అంతా ముందుకు నడవాలని, నేటి తరానికి కూడా ఆ విలువలు ఎంతో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వ్యక్తులు చరిత్రలో చిర స్థాయిగా మిగిలిపోతారు. ఆయన లేకపోతే వంశధార ప్రాజెక్టు లేదన్నారు. మహాత్మా గాంధీ పుట్టిన రోజు నాడే ఇద్దరు గొప్ప వ్యక్తులు విగ్రహాలను ఆవిష్కరించుకోవడం మర్చిపోలేని విషయం అన్నారు. ఒడిస్సా తో ఉన్న అభ్యంతరాలను తొలగించి త్వరలోనే నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని మొదలు పెడతామని, జిల్లాను అపర అన్నపూర్ణగా తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, నార్త్ కోస్ట్ సీఈ సుగుణాకర రావు, వంశధార ఎస్ఈ రాంబాబు, ఏపీటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు, డిసిసిబి మాజీ చైర్మన్ దోల జగన్, ఒడిస్సా విశ్రాంత చీఫ్ ఇంజనీర్ సి వి ప్రసాద్, సిఆర్ఎం పట్నాయక్ కుమారుడు సి.ఈశ్వర్ మోహన్, అల్లుడు కల్నల్ పివి. రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## గాడిలో మరుగునపడిన వ్యవస్థలు-నిమ్మల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మరుగునపడిన వ్యవస్థలను త్వరలోనే గాడిలో పెడతామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం 18వేల కోట్ల రూపాయల బకాయిలు ఒక్క జలవనరుల శాఖలోనే పెట్టిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ఏపీకి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపణలు చేశారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీకి జరిగిన నష్టం కంటే 2019–24మధ్య వైసీపీ ప్రభుత్వంలో ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. కొంతమంది అధికారులు కూడా ఇంకా పాత విధానంలోనే ఉన్నారని.. అన్నింటిని సరిదిద్దుతామని స్పష్టం చేశారు. ఉన్నతాధికారులూ, వ్యవస్థలోనూ ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. వైసీపీకు ఊడిగం చేసే క్రమంలో కొందరు ఉన్నతాధికారులు పనివిధానం మర్చిపోయారని అనిపిస్తోందని మంత్రి నిమ్మల రామనాయుడు విమర్శలు చేశారు.

## వరద బాధితులకు న్యాయం చేయాలి-సిపిఎం ధర్నా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వరద బాధితులకు న్యాయం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడ కలెక్టర్ కార్యాలయం వద్ద వరద బాధితులు ధర్నా నిర్వహించారు. వరద బాధితులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని, నష్టపరిహారం పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి కాశీనాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం కార్పొరేటర్ బి సత్యబాబు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సహాయం అందని బాధితులు గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. రోజులు గడుస్తున్నా సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వరదలతో జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ లక్షలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయని తెలిపారు. ఉదారంగా బాధితులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు బాధితులను గుర్తించడంలో పెట్టిన నిబంధనలు లోప భూయిష్టంగా ఉన్నాయన్నారు. దసరా ఉత్సవాలు పేరుతో యంత్రాంగం వరద బాధితులను నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. కావున వరద బాధితుల సహాయంపై ప్రత్యేకంగా యంత్రాంగాన్ని కేటాయించాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై నిరసన దీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా వరుసగా మూడవరోజు గుంటూరు కలెక్టరేట్ ఎదుట రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలను రిటైర్డ్ సైంటిస్ట్ ప్రొఫెసర్ ఏం చేస్తున్నారు వేణుగోపాలరావు, నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ గొల్ల రాజమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రైతు సంఘాల నాయకులుఅజయ్ కుమార్, క రంగారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ గత రెండేళ్లుగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని, కానీ కేంద్ర ప్రభుత్వం మొండిగా ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు. 32 మంది ఆత్మబలిదానం, వేల మంది త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును బిజెపి ప్రభుత్వం ప్రవేట్ పరం చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. దేశంలోని అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులు కేటాయించి, విశాఖ ఉక్కుకు మాత్రం కేటాయించలేదన్నారు. ఉదేశపూర్వకంగానే ఉత్పత్తిని తగ్గించడం, కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపు వంటి చేపట్టిందన్నారు. ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## పిచ్చిపట్టినట్లుగా జగన్ వ్యవహరిస్తున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అధికారం లేక పిచ్చిపట్టినట్లుగా జగన్ వ్యవహరిస్తున్నారని.. అందుకే అప్పుడే ఎన్నికల గురించి మాట్లాడుతున్నారని మరో మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. గత అరాచక ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రజాస్వామ్య ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు ఖచ్చితంగా గమనిస్తున్నారని తెలిపారు. నాసిరకం మద్యం తాగించి వేల మంది ఆడపడుచుల తాళిబొట్లు తెంచిన జగన్ రెడ్డి... మద్య నియంత్రణపై మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. జగన్ రెడ్డి తానిచ్చిన హామీల్లో కేవలం 12 శాతం మాత్రమే అమలు చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన 150 పథకాలను రద్దు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చీ రాగానే ఐదు హామీలను నెరవేర్చిందన్నారు. జగన్ రెడ్డి 13 లక్షల కోట్ల రూపాయల అప్పులను ఇచ్చినప్పటికీ వీలైనంత త్వరగా ఇచ్చిన వాగ్దాలన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడంతో పాటు ఒకటో తేదీనే ఇస్తుండడంతో అవ్వాతాతలందూ చంద్రబాబే తమ పెద్ద కొడుకని ఆనందంలో ఉన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. NO. 2825 OF 2020
BETWEEN :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep. by its POA Holder and Manager, Mr. Karthik Punna S/o. Krishna Punna, Aged 29 years, Occ. Manager, R/o. Hyderabad. ...Plaintiff
And
Edukondalu Karlapudi
To,
Edukondalu Karlapudi
S/o. Venkateswarlu Karlapudi
Aged about : 45 years, Occ. Private Employee, R/o. LIG 215, Ground Floor, Balaji Nagar, Near Durga Matha Temple, Kukatpally, Hyderabad- 500072 ...Defendant
The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 22-10-2024 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
By Order of the Honourable Court
Sd/-
G. Kalyan Chakravarthy
Advocate
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad- 82

## కనకదుర్గమ్మని దర్శించుకున్న హోంమంత్రి అనిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా తొలిరోజున శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో కొలువై ఉన్న విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో హోంమంత్రికి స్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి దర్శనాంతరం వేద పండితులు హోం మంత్రి అనితకు ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈవో చైర్మన్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఆమెకు అందించారు. దేవీ శరన్నవరాత్రులలో తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకరణలలో దర్శనమివ్వనున్న అమ్మవారిని మొదటి రోజున శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో దర్శించుకోవడం మహా భాగ్యమని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
డివిజన్ - 14, GHMC
నిట్ నెం.28/E.E.14/GHMC/2024-25, తేదీ: 04-10-2024
పని పేరు: డివిజన్ 14, KZ, GHMC పరిధిలో వివిధ పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 2.08 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 14-10-2024 ఉ॥ 11.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 05-10-2024 ఉ॥ 11.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -14, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కిగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 14, GHMC
DIPR.RO.No.4920-PP/CL/Advt/1/2024-25 , Dt: 03-10-2024

### విజయవాడలో కృష్ణ నదీమ తల్లికి

# నవ్యహారతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో దసరా నుంచి కృష్ణమ్మకు నవ హారతులు ఇవ్వాలని అధికారులు దుర్గా ఘాట్లో ఏర్పాట్లు చేశారు. మంగళవారం రాత్రి నుంచే హారతుల ట్రయల్ రన్ కూడా ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు ఫెర్రీ ఘాట్లో పంచహారతులు ఇవ్వగా గత వైసీపీ ప్రభుత్వం దీన్ని అంతగాపట్టించుకోలేదు. దీంతో ప్రస్తుతం %చీణూ% ప్రభుత్వం ఈ సంప్రదాయాన్ని నవ హారతులుగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది.

## నేడు వజ్ర కిరీటంతో బాలా త్రిపుర సుందరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి బెజవాడ దుర్గమ్మకు ఒక అజ్ఞాతవాసి బంగారు కిరీటాన్ని బహూకరించారు. నేటి నుంచి వజ్ర కిరీటంతో దుర్గమ్మ దర్శనం ఇస్తున్నారు. 2.5 కోట్లతో బంగారం, వజ్రాలతో ఈ కిరీటం తయారు చేసినట్టు తెలుస్తుంది.

### మహిళా ఉద్యోగులు క్యాన్సర్ స్క్రీనింగ్

# బ్రాండ్ అంబాసిడర్లు

**స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సచివాలయ మహిళా ఉద్యోగులు క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర మహిళలు ముందుకు రావాలని శ్రీ వేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్) డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ పిలుపునిచ్చారు. అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మహిళా ఉద్యోగులకు గురువారం స్విమ్స్ శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ఆధ్వర్యంలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆర్వీ కుమార్ ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్వీ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ, సచివాలయ మహిళా ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు సచివాలయంలో మహిళా ఉద్యోగుల కోసం పింక్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. స్విమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం మొదటిగా తిరుపతి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని జిల్లాలోని గ్రామస్థాయిలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులో నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. బయట ఆసుపత్రులలో ఈ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ఒక్కొక్కరికి దాదాపు రూ.10,000/– దాకా ఖర్చు అవుతుందన్నారు. తొలిదశలోనే గుర్తించడం ద్వారా క్యాన్సరును పూర్తిగా నివారించవచ్చని, క్యాన్సర్ నిర్ధారణ అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డా? ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉచితంగా చికిత్స అందిస్తున్నామన్నారు. స్విమ్స్ ఆధ్వర్యంలో ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని మహిళల కోసం వారి చెంతకే వచ్చి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ పింక్ బస్ లోపల అంతా మహిళా సిబ్బందే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. కాగా, 2018 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు రెండు బస్సుల ద్వారా 361 క్యాంపులు నిర్వహించి దాదాపు 21,943 మందికి స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. వీరిలో 2,497 మందిని క్యాన్సర్ అనుమానితులుగా గుర్తించామని, ఇందులో ఇప్పటివరకు 1573 మందికి స్విమ్స్ లో చికిత్స, సర్జరీలు నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సచివాలయ న్యాయ శాఖ సెక్రటరీ(ఎఫ్ఏసి) వి.సునీత, స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజ్, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్(పిఆర్) వి.రాజశేఖర్, కాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, ప్రివెంటివ్ అంకాలజి నోడల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్, పింక్ బస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, పిఆర్వో డి.చంద్రమోహన్ మరియు సిబ్బంది, ఏపీ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కె.వైదూరిదేవి, వైస్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మణకుమారి, సెక్రటరీ ఏ.సుస్మిత, అడిషనల్ సెక్రటరీలు ఎం.రాజేశ్వరి, ఎన్.నాగలలితా దేవి, జాయింట్ సెక్రటరీ కె.సునీత, ట్రెజరర్ టి.శారద, గుంటూరు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి నిపుణులైన గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఈఎన్ టి, డెంటల్ సర్జరీ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది కలిపి 40 మంది వైద్య బృందం పాల్గొన్నారు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు



ఢిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైల్వే ఉద్యోగులకు బోనస్ ప్రకటించడంతో పాటు 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబిల్ ఆయిల్-ఆయిల్ సీడ్స్'కు ఆమోదం తెలిపింది. రాబోయే ఆరేళ్లలో నూనెగింజల ఉత్పత్తికి రూ.10,103కోట్లు ఖర్చు చేయనుంది. వంట నూనె దిగుమతులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. దేశంలో మరో ఐదు భాషలకు ప్రాచీన హోదా కల్పించేందుకు ఆమోద ముద్ర వేసింది. దీంతో మరాఠీ, పాళి, ప్రాకృతం, అస్సామీ, బెంగాలీ భాషలకు ప్రాచీన హోదా దక్కనుంది. ఇప్పటికే తెలుగు సహా ఆరు భాషలకు ప్రాచీన హోదా ఉన్న విషయం తెలిసిందే. పండగల నేపథ్యంలో రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 11.72లక్షల మంది రైల్వే ఉద్యోగులకు 78రోజుల ఉత్పాదక అనుసంధానిత బోనస్‌గా రూ.2028.57కోట్లు చెల్లించాలని నిర్ణయించింది. వంట నూనెలు దేశ వార్షిక అవసరాల్లో 50శాతానికి పైగా భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. 2023నాటికి 39మిలియన్ టన్నుల నూనెగింజలను దేశంలో ఉత్పత్తి చేస్తుండగా 2030నాటికి 69.7 మిలియన్ టన్నులకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, సాగును అదనంగా 40లక్షల హెక్టార్లు పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

# హర్యానాలో హ్యాట్రిక్ తథ్యం



● కాంగ్రెస్ ఎప్పటికీ సుస్థిరత ఇవ్వలేదు ● ఎన్నికల ప్రచారం ముగింపు సభలో ప్రధాని మోడీ ● హర్యానాలో ముగిసిన ఎన్నికల ప్రచారం ● 5న మొత్తం 90 స్థానాల్లో పోలింగ్ ● 8న ఫలితాల వెల్లడి

చండీగఢ్: హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం తథ్యమని ప్రధాని నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ముగియడానికి రెండు గంటలకు ముందు ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. అవినీతి, కులతత్వం, మతతత్వం, ఆశ్రిత పక్షపాతానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ప్రధాని మోడీ అన్నారు. గత కొన్ని రోజులుగా తాను హర్యానాలో పర్యటిస్తున్నానని, ప్రజలు మూడోసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను అంగీకరించబోమని మోడీ గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్లు చేశారు. 2014 నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హర్యానా ప్రజల్ని సుసంపన్నం చేయడానికి కృషి చేసిందని, అన్ని వర్గాల సంక్షేమంపై దృష్టి సారించిందని అన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తి చూపారు. తండ్రీకొడుకుల రాజకీయాల ('బాపు-బేటే కి రాజనీతి') ప్రాథమిక లక్ష్యం స్వార్థం మాత్రమే అని ఆరోపించారు. హిమాచల్, కర్ణాటక కాంగ్రెస్ వైఫల్యాలను చూసిన తర్వాత హర్యానా ప్రజలు ఆ పార్టీని అస్సలు కోరుకోవడం లేదని చెప్పారు.హర్యానాకు కాంగ్రెస్ ఎప్పటికి సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వలేదని, ఆ పార్టీ అంతర్గత పోరును ప్రస్తావించారు. రాహుల్ గాంధీని పరోక్షంగా ప్రస్తావిస్తూ.. రిజర్వేషన్లను అంతం చేయడానికి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎప్పటికీ భారతదేశాన్ని బలోపేతం చేయదని మోడీ అన్నారు. ఈ రోజు ప్రపంచం మొత్తం భారత్ వైపే ఉందని, ప్రపంచం చాలా ఆశలు, అంచనాలతో భారత్ వైపు చూస్తోందని, హర్యానా ప్రజలు దేశాన్ని బలోపేతం చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని, హర్యానా ఓటర్లు మరోసారి బీజేపీని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అంతకుముందు రోజు హర్యానా నుహ్లో జరిగిన ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాల్గొన్నారు. హర్యానాలో ద్వేషం, ప్రేమ మధ్య యుద్ధం జరుగుతోందని, ద్వేషాన్ని అంతం చేయాలని, భారత్ ద్వేషపూరిత దేశం కాదని, ఇది ప్రేమ కలిగిన దేశం అని అన్నారు. రాజ్యాంగంపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని, రాజ్యాంగం అలాగే ఉండేందుకు కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు శనివారం పోలింగ్ జరగనుండగా, ఈనెల 8న కౌంటింగ్ జరగనుంది.

# గూఢచారులు కావలెను

● సంచలనం సృష్టిస్తున్న సీఐఏ సోషల్ మీడియా ప్రకటన
● ఇరాన్, చైనా, ఉత్తర కొరియా దేశాల్లో పనిచేయాల్సి ఉంటుంది
● తమను రహస్యంగా ఎలా సంప్రదించాలో కూడా వివరించిన సీఐఏ




వాషింగ్టన్: తమ ప్రత్యర్థి దేశాల నుంచి సమాచారం అందించేవారి కోసం అమెరికా నిఘా సంస్థ సీఐఏ జారీ చేసిన సోషల్ మీడియా ప్రకటన సంచ లనంగా మారింది.చైనా, ఉత్తరకొరియా, ఇరాన్ నుంచి ఇన్ఫార్మర్ల నియామక ప్రక్రియను చేపట్టింది. ఈ మేరకు ఆ సంస్థ మాండరీన్, ఫార్సీ, కొరియా భాషల్లోని ఎక్స్, ఫేస్బుక్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, లింక్డిన్ అకౌంట్స్లో పోస్టు చేసింది.అలాగే తమను ఎలా రహస్యంగా సంప్రదించాలో కూడా దానిలో వివరంగా పేర్కొంది. చివరికి డార్క్వెబ్లో కూడా ఇటువంటి ప్రకటన వెలువడటం గమనార్హం. వీపీఎన్, టోర్ నెట్వర్క్ ఆధారంగా తమ అధికారిక వెబ్సైట్లో సంప్రదించాలని కోరింది. ఆయా దేశాలు కేంద్రంగా పనిచేసే వీపీఎన్లు మాత్రం వాడొద్దని హెచ్చరించింది. గతంలో రష్యాలో నియామకాలకు ఇటువంటి వ్యూహం వాడి విజయం సాధించినట్లు సియోల్లో హాంకాక్ యూనివర్సిటీ ఆఫ్ ఫారెన్ సర్వీస్ ప్రొఫెసర్ మాసోన్ రిచీ పేర్కొన్నారు. ఇతర నియంతృత్వ పాలనలో ఉన్న వ్యక్తులతో కూడా డీల్ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఐఏ ప్రతినిధి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కానీ, ప్రజలకు అసలు ఇంటర్నెట్ అందుబాటులో లేని ఉత్తర కొరియాలో ఇది ఎంతవరకు సఫలమవుతుందో చెప్పలేమన్నారు. ముఖ్యంగా సరిహద్దులు దాటి చైనాలో వ్యాపారం చేస్తున్న ఉత్తర కొరియా వారిని లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తోందన్నారు. మరోవైపు సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ.. చైనాలో జిన్పింగ్ సర్కారుకు సంబంధించిన సమాచారం తెలిసినవారు చాలామంది ఉన్నారని పేర్కొన్నారు. వారిలో ప్రభుత్వ విధానాలు నచ్చని వ్యక్తులు తమను సంప్రదించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు చైనా, రష్యా, ఉత్తరకొరియా, ఇరాన్ దేశాలు అమెరికా ప్లాట్ఫామ్స్ అయిన ఫేస్బుక్, ఎక్స్, యూట్యూబ్ వంటి వాటిని ఇప్పటికే నిషేధించాయి.

# ఏకీకృత పెన్షన్ అమలుకు కేంద్రం సన్నాహాలు

● ఈనెలలోనే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ● గత ఆగస్టు 24న పథకాన్ని ప్రకటించిన కేంద్రం ● 23లక్షల మంది కేంద్ర ఉద్యోగులతోపాటు 90లక్షల మందికి లబ్ధి ● కొత్త సర్వీస్ రూల్ బుక్ సిద్ధం చేస్తున్న కేంద్రం

ఢిల్లీ: గత ఆగస్టు 24న కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూపీఎస్) ప్రకటించింది. ఇప్పుడు వీలైనంత త్వరగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అంతా సవ్యంగా సాగితే ఈ నెలలోనే దీనికి సంబంధించిన నోటిఫికేషన్ కూడా విడుదల కానుంది. వాస్తవానికి, యూపీఎస్ ప్రస్తుతం ప్రభుత్వ అజెండా అంశాలలో ఒకటి. వచ్చే ఏడాది ఏప్రిల్ 1, 2025న దీన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. దీనికి ఊతం ఇచ్చేందుకు కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ గత కొన్ని వారాలుగా అన్ని వాటాదారుల మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారని ఓ సహోద్యోగి "ది ఎకనామిక్ టైమ్స్"కు తెలిపారు. ఈ పథకాన్ని వ్యయ విభాగం నిర్వహిస్తుండగా.. అనేక విభాగాలు కూడా దీని నిర్వహణలో పాల్గొంటాయి.

**ప్రభుత్వ ప్రణాళిక ఏమిటి?:** సోమనాథ్, ఆర్థిక కార్యదర్శిగా ప్రస్తుత జాతీయ పెన్షన్ స్కీమ్ను పరిశీలించడానికి గత సంవత్సరం ఒక కమిటీకి అధ్యక్షత వహించారు. మేక్ఓవర్లో ఉన్న సూక్ష్మబేధాల గురించి ఇప్పటికే బాగా తెలుసు. మొదటి దశ సెప్టెంబరులో ప్రణాళిక చేయబడిన స్కీమ్ నోటిఫికేషన్ అయితే అక్టోబర్ మధ్యకు మార్చబడినట్లయితే.. రెండవ దశలో 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ పెన్షన్ పథకాన్ని ఎంచుకోవలసి ఉంటుంది. ఉద్యోగులు కొత్త యూపీఎస్ని ఎంచుకోవచ్చు లేదా ఇప్పటికే ఉన్న నేషనల్ పెన్షన్ స్కీమ్ని కొనసాగించవచ్చు. మార్చి 31, 2025న లేదా అంతకు ముందు పదవీ విరమణ చేసిన లేదా పదవీ విరమణ చేయనున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ యూపీఎస్కి అర్హులు.

**కొత్త సర్వీస్ రూల్ బుక్ తయారవుతోంది**: ఇదిలా ఉండగా.. ఈ పథకం కోసం కొత్త సర్వీస్ రూల్ బుక్ తయారు చేయబడుతోంది. దీని కోసం అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పర్సనల్ గ్రీవెన్స్ విభాగం పనిచేస్తోంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ యూపీఎస్కి సంబంధించిన పెట్టుబడి భాగంపై పని చేస్తోంది. కార్పస్లో ప్రభుత్వ వాటా నుంచి మొత్తం కార్పస్ పరిమాణాన్ని పెంచడం వరకు, పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ కూడా కీలకమైన వాటాదారు, ఉన్నత స్థాయి సమావేశాలలో భాగం. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్, సెక్యూరిటీల ఎలక్ట్రానిక్ లావాదేవీలను నిర్వహించే భారతదేశం యొక్క సెంట్రల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ యూపీఎస్ కోసం కార్యాచరణ అవసరాలను పరిశీలిస్తున్నాయి.

**లబ్ధిదారులుగా దాదాపు 93 లక్షల మంది..?:** యుపీఎస్ ప్రభుత్వ ఉద్యోగులకు వారి చివరి జీతంలో 50శాతం జీవితకాల నెలవారీ ప్రయోజనాన్ని నిర్ధారిస్తుంది. డియర్నెస్ అలవెన్స్తో కాలానుగుణ పెరుగుదలతో పాటు, కేంద్ర ప్రభుత్వ సేవలో కనీసం ఒక దశాబ్దం పూర్తి చేసిన వారికి కనీసం రూ. 10,000 పెన్షన్ ఉంటుంది. ఉద్యోగి మరణిస్తే నెలలో 60శాతం కుటుంబ పెన్షన్ అందజేస్తారు. 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అందుబాటులోకి వస్తే దాదాపు 90 లక్షల మంది లబ్ధిదారులు పెరుగుతారని కేంద్ర ప్రభుత్వ అంచనాలు సూచిస్తున్నాయి.

### ప్రతినెలా చివరి తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో పింఛను జమ

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెన్షన్కు సంబంధించిన కీలక ప్రకటన వెలువడింది. పెన్షనర్ల ఖాతాలకు సకాలంలో పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ బదిలీ అయ్యేలా బ్యాంకులు నిర్ధారించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అన్ని బ్యాంకులు ప్రతినెలా చివరి తేదీలో లబ్ధిదారుల ఖాతాల్లో పింఛను జమ చేయాలని సూచించారు. గత నెలలో ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం ప్రకారం.. పెన్షనర్లకు అనవసరమైన ఒత్తిడిని కలిగించే పెన్షన్ జాప్యం గురించి ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది

**ప్రభుత్వ మార్గదర్శకాలు::** కొత్త మార్గదర్శకాల ప్రకారం.. బ్యాంకులు ప్రతినెలా చివరి తేదీలో పెన్షనర్, ఫ్యామిలీ పెన్షనర్ ఖాతాలో పెన్షన్ జమ అయ్యేలా చూసుకోవాలి. మెమోరాండం ప్రకారం, 'కేంద్ర ప్రభుత్వ సివిల్ పెన్షనర్లకు అధీకృత బ్యాంకుల ద్వారా పెన్షన్ చెల్లింపు పథకం' ప్రకారం.. అధీకృత బ్యాంకుల యొక్క కేంద్రీకృత పెన్షన్ ప్రాసెసింగ్ సెంటర్లు (%జుూాజం%) "నెలవారీ పెన్షన్/ఫ్యామిలీ పెన్షనర్ను నెల చివరి పనిదినం నాటికి పెన్షనర్/కుటుంబ పింఛనుదారు ఖాతాలో జమ చేయాలి." మార్చి నెల ఫించన్ను ఏప్రిల్ మొదటి పని రోజున జమ చేయాలి" అని మెమోరాండం పేర్కొంది.



**పింఛన్ ఆలస్యంపై పింఛనుదారులు ఆందోళన:** ప్రతినెలా వచ్చే పింఛన్లో జాప్యం కారణంగా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇలా పింఛను జాప్యం వల్ల డబ్బుకు సంబంధించిన సమస్యలు, ఒత్తిడి వంటి నివేదికలు కూడా తెరపైకి వస్తున్నాయి. ఈ ఫిర్యాదులను సీరియస్గా తీసుకున్న మంత్రిత్వ శాఖ పింఛను విడుదలలో జాప్యాన్ని సహించేది లేదని ఉద్ఘాటించింది. జారీ చేసిన మార్గదర్శకాలలో పేర్కొన్న సమయపాలనలను ఖచ్చితంగా పాటించాలని బ్యాంకులను ఆదేశించింది.

**సీపీసీలు నివేదికలు సమర్పించాలి:** ప్రతి నెలా సకాలంలో పింఛను జమ అయ్యేలా చూసుకోవడానికి, ప్రతి నెల చివరి పనిదినం ఉదయం వరకు పెన్షన్ జమ అయిందని నిర్ధారిస్తూ బ్యాంకు సెంట్రలైజ్డ్ పెన్షన్ ప్రాసెసింగ్ సెంటర్లకు ఎలక్ట్రానిక్ రిపోర్టును తప్పనిసరిగా సమర్పించాలి. సకాలంలో డబ్బులు విడుదల అవుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించడానికి ఈ నివేదిక సహాయపడుతుంది.

# గాజాలో హమాస్ చీఫ్ ముష్తాహా మృతి

● ఇజ్రాయెల్ భద్రతా దళాల ప్రకటన



టెల్ అవీవ్: గాజా పట్టీలో హమాస్ తరఫున అప్రకటిత ప్రధానిగా వ్యవహరించిన రావీ ముష్తాహా మృతి చెందినట్లు ఇజ్రాయెల్ భద్రతా దళాలు ప్రకటించాయి. కొన్ని నెలల క్రితమే తాము జరిపిన దాడుల్లో అతడు చనిపోయినట్లు ఐడీఎఫ్, షిన్బెట్ తాజాగా ప్రకటించాయి. ముష్తాహాను లక్ష్యంగా చేసుకొని ఐడీఎఫ్ దళాలు మూడు నెలల క్రితం గాజా పట్టీలో దాడి చేశాయి. ఆ సమయంలో అతడితోపాటు హమాస్ పొలిటికల్ బ్యూరో సీనియర్నాయకుడు సమీ అల్ సిరాజ్, జనరల్ సెక్యూరిటీ చీఫ్ సమి ఒదేహ్ ఉన్నారు. ఆ దాడిలో వారు ముగ్గురు చనిపోయినట్లు తాజాగా ఐడీఫ్కు ధ్రువీకరణ లభించింది. వీరంతా సొరంగాల్లో నక్కిన సమయంలో ఇజ్రాయెల్ దళాలకు కచ్చితమైన ఇంటెలిజెన్స్ లభించింది. దీంతో ఫైటర్ జెట్ల సాయంతో ఈ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ సొరంగ మార్గం నాడు హమాస్ కమాండ్ కంట్రోల్ సెంటర్గా, సీనియర్ హమాస్నేతలు దీర్ఘకాలం తలదాచుకోవడానికి వీలుగా నిర్మించారు. మరోవైపు హమాస్ మాత్రం వీరి మరణాలను ఇప్పటి వరకు ధ్రువీకరించలేదు. దీంతో ఆ మిలిటెంట్ సంస్థ కేడర్ నైతిక స్థైర్యం దెబ్బతినకుండా నష్టాలను దాస్తోందని ఇజ్రాయెల్ భావిస్తోంది. వాస్తవానికి రావీ ముష్తాహా హమాస్ చీఫ్ యాహ్యా సిన్వార్కు రైట్హ్యాండ్గా భావిస్తారు. వీరిద్దరు కలిసి ఇజ్రాయెల్ జైల్లో సుదీర్ఘకాలం ఉన్నారు. ఆ తర్వాత వీరే హమాస్ జనరల్ సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ యుద్ధ సమయంలో గాజాలో ప్రజలను నియంత్రించడంలో ముష్తాహానే కీలక పాత్ర పోషించినట్లు ఇజ్రాయెల్ గుర్తించింది. ఈ దెబ్బతో హమాస్ దళాల మోహరింపులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని భావిస్తున్నారు. దీంతో హమాస్ ప్రధాన నాయకత్వం తుడిచిపెట్టుకుపోయిందని భావిస్తున్నారు. ఇప్పటికే యాహ్యా సిన్వార్ జాడ లేకుండా పోయిన విషయం తెలిసిందే.

# ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంకోర్టులో ఊరట



● మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై స్టే ● మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నారంటూ మద్రాస్ హైకోర్టు ఆగ్రహం ● ఫౌండేషన్ పై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు పోలీసులకు ఆదేశం ● మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఈశా ఫౌండేషన్ ● తదుపరి చర్యలు తీసుకోవద్దని స్టే ఇచ్చిన సుప్రీం కోర్టు ● విచారణ ఈనెల 14కు వాయిదా

ఢిల్లీ: మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఈశా ఫౌండేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫౌండేషన్పై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు పోలీసుల్ని మద్రాసు హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది. దీనిపై తాజాగా కోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఫౌండేషన్పై తదుపరి చర్యలు తీసుకోవద్దని సుప్రీం ధర్మాసనం పోలీసుల్ని ఆదేశించింది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని వెల్లడించింది. ఇక ఈ వ్యవహారంపై ఇద్దరు యువతుల తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు బదిలీ చేసింది. కోయంబత్తూరులో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూరు వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కామరాజ్ మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో.. తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండి పోయారన్నారు. ఈ విషయమై ఇదివరకే దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. పరిశీలించి నివేదిక దాఖలు చేయాలని కోయంబత్తూరు న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత తమను ఇబ్బందికి గురిచేయకూడదని కుమార్తెలు సివిల్ కేసు వేశారని, దీంతో తాను, తన భార్య మానసికంగా ప్రభావితమైనట్లు పిటిషనర్ తెలిపారు. తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా తాను ఏ ఆందోళన చేయకూడదని, అలాచేస్తే చనిపోయేవరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపిందన్నారు. తమ కుమార్తెలు అక్కడినుంచి బయటికొస్తే వారిని ఇబ్బందిపెట్టమని, ప్రత్యేక స్థలం ఇచ్చి వారి ఏకాంతాన్ని కాపాడతానని, కుమార్తెలను అప్పగించాలని కోరారు. విచారణలో భాగంగా జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేసిన ఫొటో చూసిన న్యాయమూర్తులు.. ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ పరిణామాల వేళ.. ఫౌండేషన్ ప్రకటన విడుదల చేసింది. పెళ్లి చేసుకోమని కానీ, సన్యాసులుగా మారాలని కానీ తాము ఎవరినీ అడగమని స్పష్టం చేసింది. ఇవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయాలని పేర్కొంది. అలాగే హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ.. సుప్రీంను ఆశ్రయించింది. ఫౌండేషన్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. సుమారు 150 మంది పోలీసులు ఆశ్రమంలోకి ప్రవేశించి, ప్రతి మూల శోధించారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే విధించాలని కోరిన నేపథ్యంలో.. పోలీసు చర్యలను ఆపాలని సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

# జకీర్ నాయక్ కు పాక్ ఘన స్వాగతం

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశం



కరాచీ: తీవ్రవాద సంబంధిత ఆరోపణలు ఎదుర్కొంటున్న వివాదాస్పద ఇస్లామిక్ మత ప్రచారకుడు జకీర్ నాయక్ కు పాకిస్తాన్ ఘనంగా స్వాగతం పలికింది. ఇండియాకి మోస్ట్ వాంటెడ్గా ఉన్న జకీర్ నాయక్ గత కొన్నేళ్లుగా మలేసియాలో ఆశ్రయం పొందుతున్నాడు. జకీర్ పాకిస్తాన్ వెళ్లిన సందర్భంలో ప్రధాని షెహబాజ్ షరీఫ్తో పాటు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఇతడి పర్యటన భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. పాకిస్తాన్ రెడ్ కార్పెట్ వెల్కమ్ పలికింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఉన్నతాధికారులు జకీర్కి షేక్ హ్యాండ్స్ ఇస్తూ, కౌగిలించుకుంటూ సాదర స్వాగతం పలికారు. నెల రోజుల పాటు అతను పాకిస్తాన్ అంతటా పర్యటించబోతున్నారు. పరారీలో ఉన్న జకీర్ నాయక్ పర్యటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు ఆజ్యం పోసే అవకాశం ఉంది. ద్వేషపూరిత ప్రసంగాల కారణంగా భారత్ తోపాటు అనేక దేశాలు ఇతడిపై నిషేధాన్ని విధించాయి. భారత్తో పాటు బంగ్లాదేశ్, కెనడా, యూకేల్లో ఇతడిపై నిషేధం ఉంది. పాకిస్తాన్ చాలా సందర్భాల్లో భారత్ వ్యతిరేకులకు ఘన స్వాగతం పలికిన చరిత్ర కలిగి ఉంది. జూలై 2016లో ఇతను భారత్ నుంచి పారిపోయాడు.

## జైళ్లలో కుల వివక్షపై..

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

● కులం ఆధారంగా వివక్ష, పని విభజన ఉందని ఆరోపిస్తూ ప్రజా ప్రయోజన వాజ్యం ● కులం ఆధారంగా ఖైదీలపై వివక్ష చూపడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం ● వివరణ ఇవ్వాలని కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలకు ఆదేశాలు జారీ ● వివక్షకు సంబంధించిన కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనలు

ఢిల్లీ: జైల్లో ఖైదీల మధ్య కులవివక్ష చూపడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ నిబంధనల ప్రకారం ఖైదీలతో ఆయా రాష్ట్రాలు ప్రవర్తిస్తున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. కారాగారంలో కులం ఆధారంగా వివక్ష, పని విభజన ఉందంటూ ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్పై విచారణ చేపట్టింది.

కులం ఆధారంగా ఊడ్చడం, శుభ్రం చేయడం వంటి పనులను అప్పగిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. వీటిలో ఊడ్చడం, మురుగు శుభ్రం చేయడం వంటి పనులను అట్టడుగువర్గాలకు అప్పగిస్తున్నారని.. వంట చేయడం లాంటి ఇతర పనులను అగ్ర వర్ణాలకు కేటాయిస్తున్నట్లు ఆరోపించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది. కులం ఆధారంగా పనుల్లో వివక్ష చూపడం అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 15ను అతిక్రమించడమేనని వ్యాఖ్యానించింది. ఇలాంటి నిబంధలను అమలుచేస్తున్న ఆయా రాష్ట్రాలపై ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాంటి పనులు విభజనకు దారితీస్తాయని.. కులం ఆధారంగా పనులు కేటాయించడం ఆమోదయోగ్యం కాదని హితవు పలికింది. ఇది సమానత్వానికి వ్యతిరేకమని తెలిపింది. ప్రమాదకర పరిస్థితుల్లో ఖైదీలను మురుగు ట్యాంకులు శుభ్రం చేయడానికి అనుమతించరాదని పేర్కొంది. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్రంతో పాటు యూపీ, పశ్చిమబెంగాల్ సహా 11 రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వివక్షకు సంబంధించిన కేసులను పరిష్కరించడంలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. ఖైదీలకు న్యాయప్రకారం.. పనులను కేటాయించాలని సుప్రీం ఆదేశించింది. ఇలాంటి నిబంధనలను సవరించాలని ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. అందుకోసం మూడు నెలల డెడ్లైన్ విధించింది.



**జైలు మాన్యువల్ను సవరించాలి:** సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా తమ జైలు మాన్యువల్లను సవరించాలని అన్ని రాష్ట్రాలను బెంచ్ ఆదేశించింది. అండర్ ట్రయల్ రిజిస్టర్ల నుంచి కులానికి సంబంధించిన ప్రస్తావనలను తొలగించాలని సూచించింది. దేశవ్యాప్తంగా జైళ్లలో కుల ఆధారిత వివక్షను సహించబోమని వెల్లడించింది. ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను శుభ్రం చేయడం వంటి పనులను ఖైదీలకు అప్పగించొద్దని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై మూడు నెలల్లోగా రాష్ట్రాలు తమ నివేదికలను కోర్టుకు అందజేయాలని తెలిపింది.

## కన్నడనాట రసవత్తర రాజకీయం

# ముగ్గురు మంత్రుల రహస్య భేటీ

● మరోసారి తెరపైకి సీఎం మార్పు? ● ఉప ఎన్నికలపై చర్చించాం ● ఈడీ, ముడా అంశాలు చర్చకు రాలేదు ● సీఎంతోపాటు అందరూ కలిసే ఉన్నాం ● మంత్రి సతీశ్‌జార్కిహెళి

బెంగళూరు: ముడా వివాదంలో సీఎం సిద్దరామయ్యకు కేసుల కష్టాలు బిగుసుకుంటున్న తరుణంలో మంత్రుల రహస్యభేటీ కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. కారణాలు ఏవైనా రహస్యంగా సమావేశం కావడం పలువురు మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులను విస్మయం కలిగిస్తోంది. బీజేపీ-జేడీఎస్ నాయకులు ముఖ్యమంత్రితోపాటు కాంగ్రెస్ పార్టీకి తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నా వాటి గురించి ఒకరిద్దరు తప్ప మంత్రులెవరూ నోరు మెదపడం లేదు. మరోవైపు రహస్య సమావేశాల వెనుక భారీ అజెండానే ఉన్నట్టు తెలుస్తోంది. తాజాగా హోం మంత్రి పరమేశ్వర్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మహదేవప్ప, ప్రజాపనులశాఖ మంత్రి సతీశ్ జార్కిహొళిలు భేటీ అయ్యారు.

వీరు ప్రస్తుతం కేబినెట్‌లో కీలకమైన మంత్రులు. ఇప్పటికే పరమేశ్వర్ తాను సీఎం రేసులో ఉన్నానని దాదాపు నిరూపించుకున్నారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీతో ప్రత్యేక సమావేశం కావడం, సదరు విషయాలను బహిరంగంగా చెప్పలేనంటూ ప్రకటించారు. మరోవైపు ప్రతిసారి పరమేశ్వర్‌తో చర్చలు జరిపాకనే జార్కిహొళి ఢిల్లీ వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల హోం మంత్రి పరమేశ్వర్, డీసీఎం డీకే శివకుమార్‌లు ప్రత్యేకంగా భేటీ అయిన విషయం మరువకముందే ముగ్గురు మంత్రుల కలయిక కాంగ్రెసలో కుతూహలం రేకెత్తిస్తోంది. మంత్రి మహదేవప్ప ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు అత్యంత ఆప్తుడనే విషయం తెలిసిందే. సిద్దరామయ్యను వీడి మహదేవప్ప రాజకీయం చేసే ఆలోచన లేదనేది ఇప్పటివరకు సాగింది. యితే సీఎం సిద్దరామయ్యపై లోకాయుక్త విచారణకు ముందే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. లోకాయుక్త కంటే ముందే సిద్దరామయ్యను ఈడీ విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.

ఆదివారం ముడా వివాదంలో ఫిర్యాదుదారుడు స్నేహమయికృష్ణకు ఈడీ నోటీసులు ఇచ్చింది. గురువారం విచారణకు హాజరు కావాలని కోరింది. మరోవైపు అన్నివైపులా ఒత్తిడి వస్తే సీఎం రాజీనామా అనివార్యం కానుందని పార్టీలోనే గుసగుసలు ఆరంభమయ్యాయి. ముగ్గురు మంత్రుల భేటీ విషయమై సతీశ్‌జార్కిహొళి మీడియాతో సంచలనమైన అంశాలు ప్రస్తావించారు. ముడా కేసులో సీఎం రాజీనామా చేస్తే తానే ముఖ్యమంత్రి అవుతానని పలువురు మంత్రులు భావిస్తున్నారన్నారు. తమ వద్ద ప్లాన్ ఏ, ప్లాన్ బీలు లేవని డైరెక్ట్‌గా ప్లాన్ సీని అమలులోకి తెస్తామన్నారు. ముగ్గురు భేటీలో ప్రత్యేకతలేదని రాష్ట్రంలోని పలు అంశాలతోపాటు రాబోయే ఉపఎన్నికల గురించి చర్చించుకున్నామని స్పష్టం చేశారు. తమ భేటీలో ఈడీ, ముడా అంశాలు ప్రస్తావనకు రాలేదన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులందరూ కలిసే ఉన్నామని, ఆయనను వదులుకునే ప్రసక్తే లేదన్నారు. కాగా సీఎం రాజీనామా అనివార్యమైతే ఎట్టి పరిస్థితుల్లోనూ డీకే శివకుమార్‌కు అవకాశం లభించకుండా కట్టడి చేసేందుకే ఇటువంటి ప్రయత్నాలు సాగుతున్నట్టు సమాచారం.

# సింగపూర్ మాజీ మంత్రికి జైలు శిక్ష

ప్రభుత్వంలో సీనియర్ సుబ్రమణియం ఈశ్వరన్



న్యూఢిల్లీ: సింగపూర్ ప్రభుత్వంలో సీనియర్ క్యాబినెట్ మంత్రి సుబ్రమణియం ఈశ్వరన్ కు ఓ కేసులో 12 నెలల జైలుశిక్ష పడింది. ప్రభుత్వంలో ఉన్న సమయంలో గిఫ్టు స్వీకరించినట్లు 62 ఏళ్ల ఈశ్వరన్ కోర్టులో అంగీకరించారు. సుమారు 4 లక్షల డాలర్ల విలువైన బహుమతుల్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫార్ములా వన్ గ్రాండ్ ప్రి, బ్రాంప్టన్ టీలైన్ బైస్కిల్, మద్యం, ప్రైవేటు విమానంలో ప్రయాణం లాంటి గిఫ్టుల్ని స్వీకరించినట్లు నిర్ధారించారు. సింగపూర్ హైకోర్టులో జస్టిస్ విన్సెంట్ హూంగ్ ఈ కేసులో తీర్పునిచ్చారు. రవాణాశాఖ మాజీ మంత్రిగా చేసిన సుబ్రమణియం.. అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్టోబర్ 7వ తేదీన మంత్రి ఈశ్వరన్ జైలులో లొంగిపోనున్నారు. గత 50 ఏళ్లలో జైలుశిక్ష పడిన రాజకీయవేత్తగా మంత్రి ఈశ్వరన్ నిలిచారు.



# ఇక చాలు ఆపండి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః సినీ ప్రముఖులకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ ఎపిసోడ్‌ని ఇంతటితో ముగించాలని కోరారు. మంత్రి కొండా సురేఖ బేషరతుగా తను చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నారని తెలిపారు. ఇరువైపులా మహిళలే ఉన్నారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఇక్కడికే ముగిస్తే సమంజసంగా ఉంటుందని పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ సోషల్ మీడియాలో మంత్రి మీద చేసిన ట్రోల్స్ కూడా సినిమా పెద్దలు గమనించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ప్రస్తుత క్యాబినెట్ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలల్లో దుమారం రేపుతున్నాయి. నిన్న సమంత, నాగ చైతన్య విడాకులపై చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తం మంత్రిపై విమర్శలతో ముంచెత్తింది. అధికారంతో అడ్డు అదుపు లేకుండా సభ్య సమాజం సిగ్గుపడేలా తమ స్వార్ధ రాజకీయాల కోసం దిగజారిపోయి మాట్లాడకూడదని పలువురు టాలీవుడ్ హీరోలు సదరు మంత్రిపై ఘాటుగా స్పందించారు. ఒక మహిళా అయి ఉండి సాటి మహిళ వ్యక్తిగత జీవితంపై కామెంట్స్ చేయడం ఎంత వరకు సబబు అనేది సదరు మంత్రి ఆలోచించుకోవాలని మండిపడుతున్నారు. అటు రాష్ట్ర రాజయాల్లోని ప్రముఖులు ఇటు సినిమా ఇండస్ట్రీ మొత్తం కొండా సురేఖ మాటలపై మండి పడుతున్నారు.

మరోవైపు కాగా కొండా సురేఖ వ్యాఖ్యలపై నాగార్జున, అమల, నాగచైతన్య, సమంత, ఎన్టీఆర్, నాని, మెగాస్టార్ చిరంజీవి, ఆర్టీవీ, ప్రకాష్ రాజ్ సినీతారలు ఘటూగా, రియాక్ట్ అయిన విషయం తెలిసిందే. ఇక తాజాగా దీనిపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. సమంత.. నాగ చైతన్య వివాదం పై కొండా సురేఖతో స్వయంగా మాట్లాడి వివరణ ఇవ్వాల్సిందిగా సూచించారు. అసలు ఎందుకు ఆ మాటలు వచ్చాయన్న దానిపై తెలుపాలన్నారు. రాజకీయాల్లోకి సినిమా ఇండస్ట్రీ వారి పేర్లను ప్రస్తావించడంపై వివరణ ఇవ్వాల్సిందిగా కోరిన విషయం తెలిసిందే.

# భాగ్యనగరానికి భవిష్యత్తు అందిస్తాం

**● కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన తప్పులను సరిదిద్దితున్నాం ● హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఏం చేశారు.. ● వారి ఫామ్ హౌస్ లు కాపాడుకుంటున్నారు ● సబితా కొడుకుల ముగ్గురు ఫామ్ హౌస్ లు కూల్చేస్తాం ● కేటీఆర్ హరీష్ కవిత ఫామ్ హౌస్ లు కూలుతాయి ● సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కోల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.

కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని. విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగినవాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డు పెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..?

జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ



ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు..

బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయి..” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు..ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకుపోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం..

చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్పా. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరు” అని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

# సుప్రీం కోర్టుకు విరుద్ధంగా సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. ... అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేరీస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు

# పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం

**రేవంత్ సర్కార్ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ సర్కార్ పరిపాలన ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్నచందంగా తయారైంది. పరిపాలన అస్తవ్యస్తంగా మారడంతో పెట్టుబడులు ఆగిపోయాయి. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోయాయి. ఆదాయం కూడా పూర్తిగా పడిపోయింది. ఇక రాష్ట్ర ఖజానాకు తగ్గుతున్న ఆదాయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం.. పరిపాలన వైఫల్యానికి నిదర్శనం.. అనుభవ రాహిత్యంతోనే ఈ అనర్థం.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. సంపద సృష్టించి పేదలకు పంచే తెలివి.. సీఎం రేవంత్ రెడ్డికి లేకపోవడంతో అసలు సమస్య ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే ఈ దుస్థితి ఉంటే.. వచ్చే నాలుగేళ్లు కష్టకాలమే అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గడ్డు పరిస్థితులను మరింత దిగజార్చే చేష్టలే తప్ప.. దిద్దుబాటు చర్యలు కనుచూపు మేరలో కనిపించడం లేదన్నారు. తెలంగాణ ప్రగతి పథానికి పాతరేసిన పాపం.. మార్పు మార్పు అంటూ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ దుయ్యబట్టారు

# కాంగ్రెస్ నేత అజారుద్దీన్‌కు ఈడీ సమన్లు



తెలంగాణ బ్యూరో, ప్రతిని: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం సమన్లు పంపింది. అజారుద్దీన్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మనీ లాండరింగ్ జరిగిందని, దాదాపు రూ.20 కోట్ల అవకతవలు జరిగాయని ఈడీ తన నోటీసుల్లో పేర్కొంది. ఆయన హయాంలో హెచ్‌సీఏలో నిధుల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలున్నాయి. ఈడీ సమన్లలోని వివరాల ప్రకారం.. అజారుద్దీన్ గురువారం విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ కేసులో ఆయనకు సమన్లు అందడం ఇదే తొలిసారి. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియం కోసం డీజిల్ జనరేటర్లు, అగ్నిమాపక పరికరాలు, క్యానోపీల సేకరణ కోసం కేటాయించిన రూ.20 కోట్ల నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై తొలుత ఆయనపై కేసు నమోదైంది. అక్టోబర్ 2023లో ఆయనతోపాటు పలువురు హెచ్‌సీఏ మాజీ అధికారులపై హైదరాబాద్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. భారతీయ శిక్షాస్మృతిలోని నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, మోసం, ఫోర్జరీ, కుట్ర అభియోగాల కేసులు నమోదు చేశారు. నిధుల మళ్లింపు జరిగిందని భావించిన హెచ్‌సీఏ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ఫోరెన్సిక్ ఆడిట్ మార్చి 2020 నుంచి ఫిబ్రవరి 2023 వరకు దర్యాప్తు చేపట్టింది. నిధుల దుర్వినియోగం, ప్రైవేట్ ఏజెన్సీలకు నగదు మళ్లింపు జరిగినట్లు గుర్తించింది. దర్యాప్తు అనంతరం హెచ్‌సీఏ సీఈవో సునీల్ కాంటే బోస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపై నమోదైన కేసును రాజకీయ ప్రేరేపిత కుట్రగా అజారుద్దీన్ అభివర్ణించారు. తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రత్యర్థులు కుట్రపన్నారని అన్నారు.

# రమేష్ కొడిచెర్లకు డా. అబ్దుల్ కలాం విశిష్ట పురస్కారం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కుల, మత రాజకీయాలకు అతీతంగా గత పదేళ్లుగా ప్రజా సేవలో ముందుండి, సేవలందిస్తున్నరమేశ్ కొడిచెర్లకు డా. ఏపీజే అబ్దుల్ కలాం విశిష్ట పురస్కారం లభించింది. గురువారం హైదరాబాద్ నాంపల్లి లో గల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో అన్ని రంగాలలో సేవలందించిన వారికి అవార్డుల ప్రధానం జరిగింది.మహాత్మా గాంధీ 155 వ జయంతి, అంతర్జాతీయ సంగీత. నాట్య మహోత్సవమును పురస్కరించుకున్న సందర్భంగా. మహోన్నతమైన శాస్త్రవేత్త, దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరిట విశిష్టత పురస్కారం అవార్డును పలు రంగాలలో సేవలందించిన వారికి అందించారు. ఇందులో రమేశ్ కోడిచెర్ల ఆకుతోటపల్లి. వాసవి విజయ్ కుమార్ . మాలోతు వెంకట్ నాయక్. డాక్టర్ ప్రభాకర్, జీవి శ్రీనివాస్ నాయి పరశురాం తదితరులను ఘనంగా సన్మానించారు

# హిమాచల్ ఆర్థిక పరిస్థితే తెలంగాణకు

**● ఆర్ఆర్, ఆర్జీ టాక్స్ వసూలు చేస్తున్నారు ● పేదల పై కన్నేసి వాళ్ళ ఇళ్లను కూల్చి వేయడం అత్యంత దారుణం ● రేవంత్ రెడ్డి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారు ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః హిమాచల్ ప్రదేశ్ ఆర్థిక పరిస్థితే తెలంగాణలో రాబోతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన సినీ నటుడు శివ కృష్ణ కుమారుడు చేరారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి లు రాజకీయాలను దిగజార్చారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకటిన్నర నెలల పాటు జమ్మూ కాశ్మీర్ ఎన్నికల పనిలో ఉన్నానని తెలిపారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన పేదల సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు. పేదల కోసం చేసింది ఏమీలేదు ఈ ప్రభుత్వం అన్నారు. పేదల పై కన్నేసి వాళ్ళ ఇళ్లను కూల్చి వేయడం అత్యంత దారుణమని తెలిపారు. రేవంత్ రెడ్డి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పేదల ఇళ్లను కూల్చవద్దని చెప్పానని అన్నారు. సీఎం కి విధ్వంసాన్ని, కూల్చివేతలు ఆపాలని లేఖ రాశానని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కార్పొరేషన్ ఏర్పాటు చేశాడు% బ్యూటిఫికేషన్ అన్నాడని గుర్తుచేశారు. దీనికి బీఆర్ఎస్ ప్రభుత్వమే బీజం వేసిందన్నారు. ప్రజలు ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిందని తెలిపారు. లాంటి ఆలోచన లేకుండా పేదల ఇళ్లను కూల్చడం నీ బీజేపీ వ్యతిరేకిస్తుంది% అడ్డుకుంటుందని తెలిపారు. 70 శాతం డ్రైనేజ్ మూసిలో కలుస్తుంది% డ్రైనేజ్ ఎక్కడకి పోతుందో చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొంగల, దోపిడీ పార్టీ లు అని తెలిపారు. హైడ్రా అంటే రేవంత్ రెడ్డే అన్నారు. అనేక చెరువుల్లో బడా బాబులు, రాజకీయ వేత్తలు నిర్మాణాలు చేశారు% హైడ్రా ప్రతాపం అక్కడ చెప్పాలన్నారు. ఫాతిమా కాలేజి ఎందుకు కూల్చడం లేదు? అని ప్రశ్నించారు. పేదల ఇళ్లను కూలుస్తున్నారు%. వారి పిల్లలకు విద్యా సంవత్సరం లేదా? అని మండిపడ్డారు. ఇల్లు కూలుస్తే అక్కడ చదువుకుంటున్న పిల్లలు ఎక్కడ పోవాలి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు గతం లో కేసీఆర్ ఇదేవిధంగా చేశాడు.. ఇప్పుడు రేవంత్ రెడ్డి చేస్తున్నాడని మండిపడ్డారు. హిమాచల్ ప్రదేశ్ ఆర్థిక పరిస్థితే తెలంగాణలో రాబోతుందన్నారు. హైదరాబాద్ ఆదాయంతో వెళ్లదీస్తున్నారని తెలిపారు. ఆర్ఆర్, ఆర్జీ టాక్స్ వసూలు చేస్తున్నారని తెలిపారు. పేద వారి ఇళ్ళపైన గడ్డపార వేస్తే% ఈ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. బీజేపీ ఈ ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తుందన్నారు. రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి% ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అన్నారు.. ఎక్కడకి పోయారని అన్నారు. కుటుంబాల గురుంచి, మహిళల గురుంచి మాట్లాడడం ఆ రెండు పార్టీలకు అలవాటు అయిందని తెలిపారు. కేసీఆర్ మొదలు పెట్టారు. రేవంత్ రెడ్డి తీసుకెళ్లారని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ తో అనేక కుటుంబాల అంతర్గత విషయాలు విన్నారని కోర్ట్ లో అఫిడవిట్ వేశారని మండిపడ్డారు. ఇలాంటి మాటలు మాట్లాడే వారిని మీడియా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలన్నారు. వారి మాటలు వేసినన్ని రోజులు % వారు మారరని తెలిపారు. రాజకీయాలు ఎంత దిగజారుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు

# రుణమాఫీ కాని రైతుల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం



**పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఫ్యామిలీ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జిల్లాలోని కరీంనగర్ రూరల్ మండలం తాహెర్ కొండాపూర్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇది కార్డులో లేని వివరాలు తెలుసుకొని నమోదు చేయించే కార్యక్రమని చెప్పారు. కొత్తగా పెళ్లి అయిన వారి, మృతి చెందిన వారి వివరాలు అప్డేట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ‘వన్ స్టేట్ వన్ కార్డు’లో భాగంగా ఈ కార్యక్రమం లాంచ్ చేస్తున్నట్లు చెప్పారు. “ఇంటి మహిళను గృహ యజమానిగా గుర్తించనున్నాం. ఇదే కార్డు ఆరోగ్యానికి, రైతు బంధు, బీమా తదితరాలకు ఉపయోగపడుతుంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో డిజిటల్ కార్డు సర్వే ప్రారంభిస్తున్నాం. కుటుంబానికి ఒక గుర్తింపు ఉండేలా కార్డు తయారు చేస్తాం. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతుల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం. గత ప్రభుత్వంలో మాదిరి రూ.లక్షను నాలుగు సార్లు ఇవ్వడం లేదు. ఒకేసారి మాఫీ ఇచ్చాం. రేషన్ కార్డు లేక రుణమాఫీ ఆగిన వాళ్లకు అతి త్వరలో తప్పకుండా వస్తుంది. ఈ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. మీ కుటుంబ ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ఇందులో పొందుపరుస్తారు. ఈ కార్యక్రమంలో లోటుపాట్లు ఏమైనా ఉంటే అధికారులకు ధైర్యంగా చెప్పవచ్చు. మిగతా ప్రాంతాల్లో సమస్య లేకుండా చూసుకునే అవకాశం ఉంటుంది” అని పొన్నం ప్రభాకర్ తెలిపారు

# కొండా సురేఖ మాటలు వింటే అసహ్యం వేస్తోంది

**బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆరే కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టిస్తోంది. ఈ వ్యాఖ్యలను ప్రతీఒక్కరూ ఖండిస్తున్నారు. సినీ ప్రముఖులు మంత్రి వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొండా సురేఖ మాటలు రాజకీయాలు అంటే అసహ్యం వేస్తోందన్నారు. కొండా సురేఖ రాజకీయం కోసం సినిమా పరిశ్రమ వాళ్ళను అవమానించారన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న వాళ్ళను తప్పుడు వ్యక్తులుగా మంత్రి చిత్రీకరించారన్నారు. కొండా సురేఖను రాహుల్ గాంధీ మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి కుమారుడి చేతి వాచ్ వ్యవహారంలో ఈడీ రైడ్స్ జరిగాయని బీఆర్ఎస్ నేత అన్నారు. పొంగులేటి ఇంట్లో 1600 కోట్లు దొరికినట్లు ప్రచారం జరిగిందని.. బంగారం పెద్ద మొత్తంలో దొరికినట్లు తెలిస్తుందన్నారు. పొంగులేటి నివాసంలో ఏం దొరికిందో ఈడీ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. లెక్కకు మించిన ఆదాయం దొరికితే ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రైడ్స్ తర్వాత గౌతమ్ ఆదానీ, పొంగులేటి, సునీల్ కనుగోలు ఐటీసీ కోహినూర్‌లో భేటీ అయ్యారని తెలిపారు. గౌతమ్ ఆదానీని అడ్డం పెట్టుకుని ఈడీ కేసుల నుంచి పొంగులేటి బయటపడే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. బీజేపీతో అంటకాగే వ్యాపారవేత్తతో కాంగ్రెస్ నేతలకు ఏం పని అని అడిగారు. ప్రభుత్వపరమైన మీటింగ్ అయితే హోటల్‌లో ఎందుకు కలిశారని నిలదీశారు. హైడ్రా విషయంలో హైకోర్టు హెచ్చరించినా సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తెచ్చారన్నారు. బీజేపీ గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారని అన్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావులపై దాడులు చేస్తామని మైనంపల్లి అంటున్నారన్నారు. మూసీ సుందరీకరణపై పాలసీ డాక్యుమెంట్ ఉందా అని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణపై పరివాహక ఎమ్మెల్యేలతో మీటింగ్ ఎందుకు పెట్టలేదని అడిగారు. జీహెచ్‌ఎంసీకి సంభంధం లేకుండా రేవంత్ రెడ్డి హైడ్రాను పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తున్నారంటూ దాసోజు శ్రవణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు

# సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ ఏజెంట్

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్.. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు. 69 కిలోమీటర్ల మేర మెట్రోను పూర్తి చేసి ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. మెట్రో రైలును రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్లాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. రెండవ దశ మెట్రో పనులకు రూ.24 వేల కోట్లు బడ్జెట్ పెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.11 కోట్లు బడ్జెట్‌లో పెట్టిందన్నారు. ఫోర్త్ సిటీ ఒక కల్పిత నగరం అని.. ఫోర్త్ సిటీ అంటే పేపర్ పైన లేని నగరం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఫోర్త్ సిటీకి మెట్రో తీసుకువెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. ఊహల నగరం కోసం హైదరాబాద్ నగరాన్ని సీఎం రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ దందా కోసమే ఫోర్త్ సిటీ అని సీఎం అంటున్నారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో అవసరం ఉందని గతంలో ఎంపీగా రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను రేవంత్ మోసం చేశారన్నారు. రియల్ ఎస్టేట్ కోసమే మూసీ బ్యూటిఫికేషన్ అని సీఎం అంటున్నారని.. రేవంత్ రెడ్డి నిర్ణయాలతో ప్రజల భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. హైదరాబాద్ హెల్త్ సిటీ గురించి ప్రభుత్వానికి ఊసే లేదన్నారు. హైదరాబాద్ నగరంపై ప్రభుత్వానికి క్లారిటీ లేదని.. సిటీ నుంచి ఒక్క మంత్రి లేరన్నారు. ప్రజాపాలన పేరుతో రేవంత్ రెడ్డి ఎవరిని కలుస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో పాలన పడకేసిందని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విమర్శలు గుప్పించారు.

# తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా

**పట్నం మహేందర్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, అంబర్ పేట్ నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవ రాత్రి వేడుకలు ఆరంభం

- ప్రతి రోజూ ఒక్కో అవతారం దుర్గాదేవి ప్రత్యేకం
- అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన ప్రసాదాలు ఇవే



**శరన్నవరాత్రి వేడుకలు అక్టోబర్ 12వ తేదీతో ముగియనున్నాయి. పాడ్యమి నుంచి దశమి వరకు జరిగే ఈ నవరాత్రుల్లో వివిధ అలంకారాలతో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే ఆయా రోజుల్లో పలు రకాల నైవేద్యాలను అమ్మవారికి భక్తులు సమర్పించనున్నారు. ఈ దసరా వేడుకలకు విజయవాడలో ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కొలువుదీరిన దుర్గమ్మను, అమ్మలగన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, చాల బెద్దమ్మ, సురారులమ్మ, కడుపారడి బుచ్చినయమ్మ, దన్నులోనమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడి యమ్మ దుర్గ, మాయమ్మ, కృపాబ్ధి ఇచ్చుట మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్.. అంటూ భక్తులు పూజించనున్నారు...**

తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమైన పండుగ దసరా ... ఇప్పటికే ఈ దసరా సంబరాలు ప్రారంభం అయ్యాయి. తెలుగు రాష్ట్రాలలో దాదాపు అన్ని ప్రాంతాలలో దేవి విగ్రహాలను కొలవు దీర్చి పూజాదికాలూ ఆరంభమయ్యాయి.. దసరా సందర్భంగా నిర్వహించే దేవి నవరాత్రులు విజయవాడ ఇంద్రకీలాద్రిపై అంగరంగ వైభవంగా ఆరంభం కావటం విశేషం.. అలాగే శ్రీశైలం లాంటి క్షేత్రాల్లో కూడా శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు.

## ఏ నైవేద్యం? ఏ అలంకారం?

వేదవ్యాసుడు రచించిన శ్రీ దేవీ భాగవతం ప్రకారం నవరాత్రి తొమ్మిది రోజులు దేవీ ఆరాధనకు ప్రత్యేకమైనవి. అందుకే వీటిని దేవి నవరాత్రులని, శరత్కాలంలో వచ్చే నవరాత్రులును శరన్నవరాత్రులని అంటారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ఏ రోజు అలంకారం చేస్తారు? ఏ రంగు వస్త్రం సమర్పిస్తారు? ఎలాంటి నైవేద్యం సమర్పించాలి? అనే విషయాలను ఈ కథనంలో తెలుసుకుందాం.

## ఒక్కోరోజు ఒక్కో అవతారం

దేవి నవరాత్రి తొమ్మిది రోజులు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు.

### మొదటి రోజు :



ఈ రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తారు.
మంత్రం: ఓం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవియే నమ: నైవేద్యం: తీపి బుందీ, శనగలు క్షీరాన్నం సమర్పిస్తారు. చీర: ఆరెంజ్ కలర్ చీరతో అమ్మవారిని అలంకరిస్తారు. కుమారి పూజ విశేషంగా నిర్వహిస్తారు. శ్రీబాలా త్రిపుర సుందరీదేవిని పూజిస్తే.. పూర్ణఫలం అందిస్తుందని భక్తుల విశ్వాసం

### రెండో రోజు :



ఈ రోజు అమ్మవారు వేద మాత శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిస్తారు.
మంత్రం: ఓం శ్రీ గాయత్రి దేవియే నమ:
నైవేద్యం: రవ్వ కేసరి, పులిహోర, కొబ్బరి అన్నం నివేదిస్తారు. చీర: బ్లూ కలర్ చీరతో లేదా నారింజ రంగు వస్త్రంతో అమ్మవారిని అలంకరిస్తారు. గాయత్రి అలంకారంలో అమ్మవారిని కొలిస్తే.. సకల మంత్ర సిద్ధి, తేజస్సు, జ్ఞానం లభిస్తాయని ప్రజల నమ్మకం

### మూడో రోజు :



ఈ రోజు అమ్మవారు ప్రాణ కోటి ఆకలి తీర్చే అన్న పూర్ణ మాతగా దర్శనమిస్తారు.
మంత్రం: ఓం శ్రీ అన్నపూర్ణ దేవియే నమ:
నైవేద్యం: పొంగలి , అల్లం గారెలు సమర్పిస్తారు.
చీర: పసుపు రంగు చీరతో అమ్మ వారిని అలంకరిస్తారు.
అన్న పూర్ణ దేవిని ఆరాధిస్తే.. మంచి ధాన్యం ప్రాప్తిస్తుందని ప్రజలు ప్రగాఢంగా విశ్వసిస్తారు.

### నాలుగో రోజు :



ఈ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తారు.
మంత్రం: ఓం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవియే నమ:
నైవేద్యం: పులిహోర, పెసర బూరెలు, కదంబం నివేదించాలి చీర: గ్రీన్ రంగు చీర ముదురు బంగారు రంగు వస్త్రం సమర్పించాలి. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చే సమయంలో పరమేశ్వరుడు త్రిపురేశ్వరుడుగాను.. అమ్మవారు త్రిపుర సుందరీదేవిగా భక్తులతో పూజలందుకుంటారు.

### ఐదో రోజు :



ఈ రోజు అమ్మవారు శ్రీ చండీ దేవిగా దర్శనమిస్తారు. లోక కంటకులైన రాక్షసులను సంహరించడానికి అమ్మవారు ధరించిన అవతారమే శ్రీ చండీదేవీ అవతారం. ఈ రోజు అమ్మవారి ఎర్రని పూలతో పూజించాలి. ఎర్రని వస్త్రాన్ని సమర్పించాలి. చింతపండు పులిహోర, రవ్వ కేసరి వంటి నైవేద్యాలను సమర్పించాలి.
మంత్రం: ఓం శ్రీ మహా చండీదేవియే నమ:
నైవేద్యం: లడ్డూ ప్రసాదం, పూర్ణం బూరెలు సమర్పిస్తారు.
చీర: రెడ్‌రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు. లేదా ముదురు గులాబీ రంగు వస్త్రాన్ని సమర్పించాలి. అమ్మవారి శక్తివంతమైన రూపాల్లో ఈ రూపం ఒకటి. చెడును నాశనం చేయడానికి అమ్మవారు ఈ రూపంలో వస్తారని ప్రజలు విశ్వసిస్తారు.

### ఆరో రోజు :



ఈ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనమిస్తారు.
మంత్రం: ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమ:
నైవేద్యం: క్షీరాన్నం, చక్కెర ప్రసాదం,
చీర: పింక్ రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.
ఈ మహాలక్ష్మి అవతారంలో మంగళప్రదమైన దేవతగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు.

### ఏడో రోజు :



ఈ రోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో భక్తుల కు దర్శనమిస్తారు.
మంత్రం: ఓం శ్రీ సరస్వతీ దేవియే నమ:
నైవేద్యం: అటుకులు, బెల్లం, శనగపప్పు, కొబ్బరి ప్రసాదం, దధ్యోజనం నివేదిస్తారు.
చీర: తెల్లని రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.
అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతి దేవి అవతారంలో అలంకరిస్తారు. సరస్వతిదేవిని సేవించడం వల్ల విద్యార్థులు అన్ని విద్యల్లో విజయం పొందుతారని భక్తులు విశ్వసిస్తారు.

### ఎనిమిదో రోజు :




ఈ రోజు దుర్గాష్టమి పర్వ దినం. ఈ రోజు అమ్మవారు దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో భక్తులకు దర్శనమిస్తారు.
ఈ అలంకారంలోని అమ్మవారిని శక్తి స్వరూపిణిగా భక్తులు కొలుస్తారు.
కుంకుమా ర్చనలతో భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.
మంత్రం: ఓం శ్రీ దుర్గాదేవియే నమ: నైవేద్యం: అల్లం గారెలు, నిమ్మకాయ పులిహోర నైవేద్యంగా సమర్పిస్తారు.
చీర: ఎరుపు రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.

### తొమ్మిదో రోజు :




ఈ రోజు మహార్నవమి పర్వ దినం. ఈ రోజునే మహిషుడనే రాక్షసుని సంహరించిన అమ్మవారు మహిషాసుర మర్ధినిగా దర్శనమిస్తారు.
మంత్రం: ఓం శ్రీ మహిషాసురమర్ధిని దేవియే నమ:
నైవేద్యం: చింతపండు పులిహోర, చక్ర పొంగలి ప్రసాదం చీర: ఎరుపు రంగు చీరతో లేదా ఆకు పచ్చని వస్త్రంతో అమ్మవారిని అలంకరిస్తారు.
ఈ రూపంలో అమ్మవారు సమస్త జీవరాశుల కష్టాలను తొలగిస్తుందని భక్తులు భావిస్తారు.

### పదవ రోజు
### విజయదశమి



దసరా ఉత్సవాల చివరి రోజు అందరికీ ఆనందింప చేసే అపరాజితాదేవిగా, చల్లని తల్లిగా దుర్గమ్మ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పర్వదినం రోజున అమ్మను ఈ అలంకారంలో సేవించడం వల్ల సకల శుభాలు, విజయాలు లభిస్తాయని భక్తుల భావిస్తారు. ఈ దసరా పండుగ రోజుల్లో అమ్మవారిని శక్తి మేరకు పూజించి అమ్మవారికి అనుగ్రహానికి పాత్రులవుదాం.
మంత్రం: ఓం శ్రీ రాజరాజేశ్వరి దేవియే నమ:
నైవేద్యం: పులిహోర, గారెలు ప్రసాదం, లడ్డూలు, చింతపండు పులిహోర, రవ్వ కేసరి చీర: ఎరుపు, ఆకుపచ్చ రంగు వస్త్రాలను అమ్మవారిని అలంకరిస్తారు.







# వినేశ్ ఫొగాట్ నా తండ్రికి కనీసం థ్యాంక్స్ చెప్పలేదు: బబితా ఫొగాట్

**● వినేశ్ ఫొగాట్ కెరీర్ కోసం నా తండ్రి ఎంతో చేశారన్న బబితా ఫొగాట్ ● పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హత వేటు పడినప్పుడు మహవీర్ ఏడ్చాడన్న కూతురు**

కనీ మొదటి గురువైన నా తండ్రికి థ్యాంక్స్ కూడా చెప్పలేదని ఆవేదన పారిస్ ఒలింపిక్స్‌లో అధిక బరువు కారణంగా అనర్హత వేటుకు గురైన వినేశ్ ఫొగాట్‌పై ద్రోణాచార్య అవార్డు గ్రహీత మహవీర్ ఫొగాట్ కూతురు, మాజీ రెజ్లర్ బబితా ఫొగాట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వినేశ్ ఫొగాట్ పారిస్‌లో ఉండగానే రెజ్లింగ్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించారు. అయితే థ్యాంక్స్ నోట్‌లో చాలామంది పేర్లను ప్రస్తావించారు.

కానీ తన పెదనాన్న, తన మొదటి గురువు మహవీర్ ఫొగాట్ గురించి పేర్కొనలేదు. ఈ అంశంపై బబితా ఫొగాట్ స్పందించారు. వినేశ్ ఫొగాట్ కెరీర్ కోసం తన తండ్రి మహవీర్ ఫొగాట్ ఎంతో చేశారని, కానీ ఆమె కనీసం కృతజ్ఞతలు తెలపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవితంలో కేవలం మూడుసార్లు మాత్రమే తన తండ్రి ఏడవడం చూశానని గుర్తు చేసుకున్నారు. మొదటిసారి తన, తన సోదరీమణుల పెళ్లిళ్లు జరిగినప్పుడు, రెండోసారి మా బాబాయి చనిపోయినప్పుడు, మూడోసారి వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడినప్పుడు అని వెల్లడించారు.

బాబాయి చనిపోయాక వినేశ్ ఫొగాట్, ఆమె సోదరీమణులు రెజ్లింగ్‌ను ఆపేశారని, కానీ నా తండ్రి వారి ఇంటికి వెళ్లి, వాళ్ల అమ్మకు నచ్చజెప్పి రెజ్లర్‌గా తయారు కావడానికి కృషి చేశారన్నారు.

# అభిమన్యు ఈశ్వరన్ @151




ప్రతిష్టాత్మక ఇరానీ కప్ 2024లో రెస్టాఫ్ ఇండియా పోరాడుతోంది. ముంబైతో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెస్టాఫ్ ఇండియా.. తొలి ఇన్నింగ్స్‌లో 74 ఓవర్లలో 4 వికెట్లకు 289 పరుగులు చేసింది. అభిమన్యు ఈశ్వరన్(212 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 151 బ్యాటింగ్) అజేయ శతకంతో రాణించాడు.

అతనికి తోడుగా క్రీజులో ధ్రువ్ జురెల్(30 బ్యాటింగ్) ఉన్నాడు. రెస్టాఫ్ ఇండియా ఇంకా 248 పరుగుల వెనుకంజలో ఉంది. ముంబై బౌలర్లలో మోహిత్ అవాస్థి(2/66) రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ జునేద్ ఖాన్, తనుష్ కోటియన్ తలో వికెట్ తీసారు. 536/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ముంబై మరో మూడు ఓవర్లు మాత్రమే ఆడి ఒక పరుగు మాత్రమే జోడించి తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది.

141 ఓవర్లలో 537 చేసింది. సర్ఫరాజ్ ఖాన్(286 బంతుల్లో 25 ఫోర్లు, 4 సిక్స్‌లతో 222 నాటౌట్) అజేయ ద్విశతకంతో రాణించగా.. అతనికి తనూష్ కోటియన్(124 బంతుల్లో 6 ఫోర్లతో 64) అండగా నిలిచాడు. రెస్టాఫ్ ఇండియా బౌలర్లలో ముఖేష్ కుమార్(5/110) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. యశ్ దయాల్(2/89), ప్రసిధ్ కృష్ణ(2/102) రెండేసి వికెట్లు పడగొట్టారు. సరాన్ష్ జైన్(1/82)కు ఓ వికెట్ దక్కింది.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్టాఫ్ ఇండియా ఆదిలోనే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(9) వికెట్ కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్(32)తో కలిసి అభిమన్యు ఈశ్వరన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. కీలక భాగస్వామ్యం అనంతరం సాయి సుదర్శన్ ఔటవ్వగా.. క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్(16) కూడా నిరాశపరిచాడు. ఈ క్రమంలో అభిమన్యా ఈశ్వరణ్ 117 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. ఇషాన్ కిషన్(38) నిలకడగా ఆడినా భారీ స్కోర్ చేయలేకపోయాడు.

## మనీలాండరింగ్ కేసులో
# అజహరుద్దీన్‌కు ఈడీ సమన్లు



టీమిండియా మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజహరుద్దీన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పరిధిలో జరిగిన అవకతవకల వ్యవహారానికి సంబంధించి గురువారం ఈడీ సమన్లు జారీ చేసింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న కాలంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు అజహరుద్దీన్ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఉప్పల్ స్టేడియంకు సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వ్యవస్థలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి రూ.20 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ కేసులో ఈడీ నుంచి తొలిసారి అజహరుద్దీన్ సమన్లు అందుకున్నారు. విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులు జారీ చేసింది. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు మొదలుపెట్టింది. గతేడాది ఫిబ్రవరిలో అజహరుద్దీన్‌ను హెచ్‌సీఏ అధ్యక్ష పదవి నుంచి సుప్రీంకోర్టు తప్పించిన విషయం తెలిసిందే. అంతేగాక హెచ్‌సీఏ పనితీరును పరిశీలించేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు రిటైర్డ్ జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. కాగా, గత హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా అజహరుద్దీన్ పై కమిటీ అనర్హత వేటు వేసింది. ఏకకాలంలో హెచ్‌సీఏ, డెక్కన్ బ్లూస్ క్లబ్ అధ్యక్షుడిగా వ్యవహరించి నిబంధనలు ఉల్లంఘించినందు అనర్హత వేటు వేస్తున్నట్లు తెలిపింది. కాగా, మాజీ క్రికెటర్‌తో పాటు కాంగ్రెస్ నేత అయిన అజహరుద్దీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇక క్రికెట్ కెరీర్ విషయానికొస్తే అజహారుద్దీన్ టీమిండియా సారథిగా కూడా బాధ్యతలు నిర్వర్తించాడు. 99 టెస్టులు, 334 వన్డేలు ఆడాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో 6,215 పరుగులు, వన్డేల్లో 9,378 పరుగులు సాధించాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా సిక్సర్ల సింగ్



ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ సమాయాత్తం అవుతోంది. తమ జట్టు ప్రక్షాళనకు పూనుకున్న ఢిల్లీ మేనేజ్‌మెంట్.. ముందుగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌పై వేటు వేసింది. తదుపరి హెడ్ కోచ్‌గా టీమిండియా దిగ్గజ ఆటగాళ్లను నియమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే వరల్డ్ కప్ విన్నర్స్ యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలతో ఢిల్లీ మేనేజ్‌మెంట్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను బీసీసీఐ ప్రకటించింది. అక్టోబర్ 31లోగా తమ రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని 10 ఫ్రాంచైజీలను బీసీసీఐ ఆదేశించింది. ఐదుగురిని నేరుగా రిటైన్ చేసుకోవడంతో ఒక ఆర్‌టీఎమ్ కార్డ్‌కు అవకాశం కల్పించింది. పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచింది. ఇక రికీ పాంటింగ్‌ను తొలగించిన అనంతరం రాహుల్ ద్రవిడ్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేయాలని ఢిల్లీ క్యాపిటల్స్ భావించింది.

కానీ అతను రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో ఢిల్లీ.. కొత్త కోచ్ కోసం అన్వేషణ మొదలుపెట్టింది. విదేశీ కోచ్‌ల కంటే స్వదేశీ ఆటగాళ్లనే నియమించుకోవాలని భావిస్తోంది. ప్రతిభ కలిగిన ఇండియన్ ప్లేయర్లను జట్టులోకి తీసుకురావాలంటే స్వదేశీ కోచ్‌లే ఉండాలని నమ్ముతోంది. ఈ క్రమంలోనే యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఢిల్లీ డైరెక్టర్ సౌరవ్ గంగూలీకి యువరాజ్ సింగ్‌తో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో అతనే హెడ్ కోచ్‌గా ఎంపికవుతాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే యువరాజ్ సింగ్.. కొంతమంది కుర్రాళ్లకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు.

అభిషేక్ శర్మ, దేవదత్ పడిక్కల్ వంటి కుర్రాళ్లకు స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చాడు. సపోర్ట్ స్టాఫ్ కూడా పూర్తిగా స్వదేశీ ఆటగాళ్లే ఉండాలని ఢిల్లీ క్యాపిటల్స్ భావిస్తోంది. టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే, మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్‌లను అసిస్టెంట్ కోచ్‌లుగా నియమించుకోవాలనుకుంటోంది. లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్, కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే కోచ్‌లను నియమించుకోగా.. ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఇంకా జాప్యం చేస్తోంది. హెడ్ కోచ్ ఖరారు అయితేనే.. రిటెన్షన్ జాబితాను సిద్ధం చేసుకోవడాని ఆస్కారం ఉంటుంది. లేకుంటే సౌరవ్ గంగూలీపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. తమ కెప్టెన్ రిషభ్ పంత్‌ను రిటైన్ చేసుకుంటామని ఇప్పటికే ఢిల్లీ మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది.

## ఎందుకిలాంటి ఫేక్ వార్తలు ప్రచారం చేస్తారు?

**● బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి షమీ దూరమైనట్టు వార్తలు ● గాయం నుంచి కోలుకునేందుకు మరింత సమయం పట్టొచ్చన్న 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ● ఆ వార్తల్లో ఎంతమాత్రమూ నిజం లేదన్న షమీ**




ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైనట్టు వచ్చిన వార్తలపై టీమిండియా పేసర్ మహ్మద్ షమీ తీవ్రంగా స్పందించాడు. ఎందుకిలాంటి ఫేక్ వార్తలు ప్రచారం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న షమీ ఆ తర్వాత చీలమండ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. సర్జరీ తర్వాత కోలుకుంటున్నాడు. నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరగనున్న 'బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో తిరిగి జట్టులోకి రానున్నాడు. బీసీసీఐని ఉటంకిస్తూ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ఓ కథనం ప్రచురిస్తూ.. షమీ తిరిగి బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడని, తిరిగి జట్టులోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడని పేర్కొంది. షమీ గాయాన్ని బీసీసీఐ వైద్య బృందం అంచనా వేస్తోందని, అతడు జట్టులోకి రావడానికి మరికొంత సమయం పట్టవచ్చని పేర్కొంది. జాతీయ క్రికెట్ అకాడమీకి ఇది ఒక కుదుపు లాంటిదేనని, షమీ కోసం వారం ఏడాదిగా పనిచేస్తున్నారని పేర్కొంది. అతడిని తిరిగి మైదానంలో దింపేందుకు మెడికల్ టీం శాయశక్తులా కృషి చేస్తోందని రాసుకొచ్చింది. అయితే, షమీ ఈ వార్తలను ఖండించాడు. ఇలాంటి నిరాధార వార్తలను ఎలా ప్రచారం చేస్తారని ప్రశ్నించాడు. తన బెస్ట్ ఇచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్టు తెలిపాడు. తాను బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి దూరమైనట్టు తాను కానీ, బీసీసీఐ కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదని పేర్కొన్నాడు.

## డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో
## భారత్ 74.24 శాతంతో
# అగ్రస్థానం



బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కాన్పూర్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో వర్షం కారణంగా దాదాపు రెండున్నర రోజుల ఆట కోల్పోయినప్పటికీ టీమిండియా గొప్పగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. 173.2 ఓవర్లలో ముగిసిన రెండో టెస్టులో ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను చిత్తుగా ఓడించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది నాలుగో చిన్న మ్యాచ్.

ఈ విజయంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తును టీమిండియా మరింత పదిలం చేసుకుంది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం భారత్ 74.24 శాతంతో అగ్రస్థానంలో ఉంది. అయితే ఫైనల్ బెర్తు సాధించడానికి భారత్‌కు అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పటికీ గ్యారెంటీ అయితే లేదు. మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్, నవంబర్ ఆఖర్లో మొదలు కానున్న ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఫలితంపై భారత్ ఆధారపడాల్సి ఉంది. ఈ ఎనిమిది టెస్టులో భారత్ విజయం సాధిస్తే 85.09 శాతంతో అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంటుంది. మిగిలిన జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుకుంటుంది. అయితే టీమిండియా నాలుగు విజయాలు, రెండు డ్రాలతో ఈ సైకిల్ ముగిస్తే 67.54 విజయ శాతానికి పడిపోతుంది. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు శ్రీలంక అనూహ్యంగా ఫైనల్ రేసులోకి వచ్చింది. ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లపై కలిపి హ్యాట్రిక్ విజయాలు సాధించి టేబుల్‌లో 55.56 విజయ శాతంతో మూడో స్థానానికి ఎగబాకింది. కివీస్ 0-2 ఓటమి ఆస్ట్రేలియాను పరోక్షంగా ప్రమాదంలోకి నెట్టింది. లంక ఫైనల్ బెర్తు అవకాశాలు గణనీయంగా పెంచుకుంది. శ్రీలంక ఇంకా నాలుగు టెస్టులు ఆడాల్సి ఉంది. స్వదేశంలో ఆస్ట్రేలియాతో రెండు, దక్షిణాఫ్రికాలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ నాలుగింట్లో శ్రీలంక 3-1తో గెలిచినా 61.54 విజయ శాతంతో ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌ను ముగిస్తుంది. ఈ గెలుపు శాతం టాప్-2లో ఉండటానికి ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో ఫైనల్ బెర్తు కోసం ఆస్ట్రేలియా తప్పక విజయం సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఆసీస్ 62.5 శాతంతో రెండో స్థానంలో ఉంది. ఆడాల్సిన ఏడింట్లో గెలిస్తే 76.32 శాతంతో ముగిస్తుంది. అయితే శ్రీలంక చేతిలో ఆసీస్ 0-2తో ఓడితే.. భారత్ చేతిలో ఒక్క టెస్టు కూడా పరాజయం చవిచూడకుండా కనీసం 4-0తో కంగారూలు గెలవాల్సి ఉంటుంది. లంకపై కివీస్ గెలిస్తే ఆస్ట్రేలియాకు ఇంత ఒత్తిడి ఉండేది కాదు. టాప్-2 కోసం భారత్, ఆసీస్ మధ్యే పోటీ ఉండేది.

## ధోనీ కంటే రోహిత్ అత్యుత్తమ సారధి



టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కంటే రోహిత్ శర్మ అత్యుత్తమ సారథని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. రోహిత్ శర్మ ఆటగాళ్లతో సన్నిహితంగా ఉంటాడని, ధోనీ మాత్రం అలా కాదని తెలిపాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హర్భజన్ సింగ్.. రోహిత్, ధోనీ కెప్టెన్సీ మధ్య ఉన్న తేడాను వివరించాడు. 'ధోనీ కంటే రోహిత్ శర్మ కెప్టెన్సీనే నాకిష్టం. ఎందుకంటే రోహిత్ శర్మ ఆట గాళ్లకు ప్రాధాన్యత ఇస్తాడు. వారి దగ్గరకు వెళ్లి మాట్లాడుతాడు. వారికేం కావాలో అడుగుతాడు. అందుకే ఆటగాళ్లంతా రోహిత్ శర్మతో సన్నిహితంగా ఉంటారు. కానీ ధోనీ అలా కాదు. అతని కెప్టెన్సీ శైలి భిన్నంగా ఉంటుంది. ఎవరితోనూ ఏమీ మాట్లాడడు. బౌలర్ దగ్గరకు వెళ్లి కనీసం ఎలాంటి ఫీల్డ్ కావాలని కూడా అడగడు. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలని భావిస్తాడు.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడని హర్భజన్ సింగ్ ప్రశంసించాడు. మెగా టోర్నీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని కొనియాడాడు. 'విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడు. మెగా టోర్నీలు, కీలక ఫైనల్లో ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తాడు. గత టీ20 ప్రపంచకప్ ఫైనల్లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో ఆర్‌సీబీతో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సీఎస్‌కే ఓటమిపాలవ్వడంతో ధోనీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడని, డ్రెస్సింగ్ రూమ్‌కు సమీపంగా ఉన్న టీవీని పగలగొట్టాడని కూడా తెలిపాడు. 'సంచలన విజయంతో ఆర్‌సీబీ సంబరాలు చేసుకుంది. ఈ మ్యాచ్‌కు నేను కామెంటేటర్‌గా వ్యవహరించాను.మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ సంబరాలను పై నుంచి చూశాను. ఓవైపు బెంగళూరు ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా.. మరోవైపు సీఎస్‌కే ఆటగాళ్లు వారికి కరాచలనం ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఆర్‌సీబీ ఆటగాళ్లు వారిని పట్టించుకోలేదు.ప్రతీ ఆటగాడికి భావోద్వేగాలు ఉంటాయి. క్రీడల్లో ఇలాంటి ఘటనలు సహజం.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.


# ధోనీ టీవీ పగలగొట్టలేదు.. అంతా ఫేక్ : సీఎస్‌కే



ఐపీఎల్ 2024 సీజన్ సందర్భంగా టీమిండియా దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ సహనం కోల్పోయి టీవీ పగలగొట్టాడని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను ఆ జట్టు వర్గాలు ఖండించాయి. ఈ వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని, అంతా ఫేక్ న్యూస్ అంటూ సీఎస్‌కే ఫిజియోథెరపిస్ట్ టామ్మీ సిమ్‌సెక్ సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశాడు.


ఐపీఎల్ 2024 సీజన్‌లో ఆర్‌సీబీతో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సీఎస్‌కే ఓటమిపాలవ్వడంతో ధోనీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడని, డ్రెస్సింగ్ రూమ్‌కు సమీపంగా ఉన్న టీవీని పగలగొట్టాడని హర్భజన్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. ఆ మ్యాచ్‌కు తాను కామెంటేటర్‌గా వ్యవహరించినట్లు కూడా చెప్పుకొచ్చాడు. దాంతో ఈ వార్త నెట్టింట చర్చనీయాంశమైంది. ప్రశాంతంగా ఉండే ధోనీ సహనం కోల్పోయి టీవీ పగలగొట్టాడా? అని ఫ్యాన్స్ ఆశ్చర్యపోయారు. అయితే ఈ వార్తలను చూసి అవాక్కైన సీఎస్‌కే ఫిజియోథెరపిస్ట్ టామ్మీ సిమ్‌సెక్.. ఇదంతా చెత్త అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఈ వార్తలను ఖండించాడు.'ఇదంతా చెత్త. ధోనీ దేన్ని పగలగొట్టలేదు. ఏ మ్యాచ్ తర్వాత కూడా అతను నాకు కోపంగా కనిపించలేదు. ఇవన్నీ ఫేక్ న్యూస్'అని పేర్కొన్నాడు. ఆర్‌సీబీతో జరిగిన నాటి మ్యాచ్ సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరాలంటే ఆ జట్టుకు చివరి ఓవర్‌లో 18 పరుగులు అవసరమయ్యాయి. యశ్ దయాల్ సంచలన బౌలింగ్‌తో ధోనీని ఔట్ చేయడంతో పాటు 7 పరుగులే ఇచ్చి ఆర్‌సీబీని ప్లే ఆఫ్స్ చేర్చాడు. ఈ గెలుపుతో టైటిల్ గెలిచిన రీతిలో ఆర్‌సీబీ సంబరాలు చేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇద్దామని వచ్చిన ధోనీ.. వారు ఎంతకు రాకపోవడంతో అక్కడున్న వారికి ఇచ్చి డగౌట్‌కు వెళిపోయాడు. అప్పట్లో ఇది తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఇలా వెళ్లే క్రమంలో ధోనీ.. డ్రెస్సింగ్ రూమ్ బయట ఉన్న టీవీని పగలగొట్టాడని హర్భజన్ సింగ్ తెలిపాడు. 'సంచలన విజయంతో ఆర్‌సీబీ సంబరాలు చేసుకుంది. ఈ మ్యాచ్‌కు నేను కామెంటేటర్‌గా వ్యవహరించాను.మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ సంబరాలను పై నుంచి చూశాను. ఓవైపు బెంగళూరు ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా.. మరోవైపు సీఎస్‌కే ఆటగాళ్లు వారికి కరాచలనం ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఆర్‌సీబీ ఆటగాళ్లు వారిని పట్టించుకోలేదు. దాంతో అసహనానికి గురైన ధోనీ.. అక్కడి నుంచి డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లాడు. అలా వెళ్లే క్రమంలో బయట ఉన్న ఓ స్క్రీన్‌ను చేతిలో బలంగా బాదాడు. ప్రతీ ఆటగాడికి భావోద్వేగాలు ఉంటాయి. క్రీడల్లో ఇలాంటి ఘటనలు సహజం.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

## ధోనీ కోసమే బీసీసీఐ ఆ రూల్ తీసుకువచ్చింది



ఐపీఎల్ మెగా వేలం-2025కు సంబంధించిన నిబంధనలు, రిటెన్షన్ పాలసీని బీసీసీఐ ఇటీవల ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఆర్‌టీఎమ్‌ను ఉపయోగించుకుంటూ ఆరుగురు ప్లేయర్ల వరకు రిటైన్ చేసుకునే వెసులు బాటు ఫ్రాంచైజీలకు కల్పించింది. అయితే ఇందులో గరిష్టంగా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. అలాగే రిటెన్షన్ పాలసీ ధరను కూడా నిర్ణయించింది. అయిదుగురును రిటైన్ చేసుకుంటే ఫ్రాంచైజీ రూ.45 కోట్లను తన పర్స్ వ్యాల్యూ నుంచి కోల్పోవాల్సి ఉంటుంది. అన్‌క్యాప్డ్ ప్లేయర్ రిటెన్షన్ ధర రూ. 4 కోట్లుగా నిర్ణయించింది. అయితే రిటైర్మెంట్ తీసుకుని అయిదేళ్లు గడిచిన ఆటగాళ్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్ పరిగణిస్తూ గత నిబంధనను తిరిగి బీసీసీఐ అమలు చేసింది. "ఓ భారత ప్లేయర్ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ఇలా పరిగణిస్తారు. ఇది భారత ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది" అని బీసీసీఐ నిబంధన వెల్లడించింది. అయితే ఈ నిబంధనను చెన్నై సూపర్ కింగ్స్ మాజీ సారథి ఎంఎస్ ధోనీ గురించే బీసీసీఐ తిరిగి తీసుకువచ్చిందని భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ అన్నాడు. ఐపీఎల్‌లో ధోనీ ప్రధాన పాత్ర పోషించాడని, ఈ రూల్‌ను తిరిగి తీసుకురావాలని తాను కూడా కోరుకున్నట్లు తెలిపాడు. ఈ రూల్ ఆర్థికంగానూ మేలు చేస్తుందని డీకే పేర్కొన్నాడు. ధోనీ మైదానంలోకి అడుగుపెడితే రేటింగ్స్ భారీగా పెరుగుతాయని, ఏ బ్రాడ్‌కాస్టర్ అయినా ఇదే అభిప్రాయాన్ని వెల్లడిస్తుందని అన్నాడు. ఇది ఐపీఎల్‌కు ఉపయోగపడే నిర్ణయమని అన్నాడు.

# ఆర్‌సీబీ కెప్టెన్సీని రోహిత్ శర్మ స్వీకరించాలి: మహమ్మద్ కైఫ్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. తన ఐపీఎల్ కెరీర్‌ను సారథిగానే ముగించాలని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచించాడు. కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చే జట్టులోకి వెళ్లాలని సలహా ఇచ్చాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ).. తమ జట్టు సారథ్య బాధ్యతలు చేపట్టేలా రోహిత్ శర్మను ఒప్పించాలన్నాడు.ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు ముంబై ఇండియన్స్.. సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించి హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంచుకున్న విషయం తెలిసిందే. టీమ్ భవిష్యత్తు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ముంబై ఇండియన్స్ వివరణ ఇచ్చింది. అయితే ఈ నిర్ణయంపై ముంబై ఇండియన్స్ అభిమానులతో పాటు ఆటగాళ్లు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**రోహిత్‌పై కన్నేసిన ఫ్రాంచైజీలు..**

రోహిత్ శర్మ కూడా అసంతృప్తితో ఉన్నాడని, ఆ జట్టును వీడేందుకు కూడా సిద్ధమయ్యాడని వార్తలు వచ్చాయి. అదే నిజమైతే.. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనుండటంతో రోహిత్ శర్మను తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తికనబరుస్తున్నాయి. అతను వేలంలోకి వస్తే మాత్రం కోట్లు పలికే ఛాన్స్ ఉంది. మరోవైపు ఆర్‌సీబీ కూడా రోహిత్ శర్మను తీసుకునేందుకు ప్రయత్నించవచ్చు. 'ఐపీఎల్‌లో రోహిత్ శర్మ కెప్టెన్‌గా మాత్రమే ఆడాలి. ఎందుకంటే అతను గొప్ప సారథి. ఇటీవలే అతను టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించాడు. ఐపీఎల్‌లో అతనికి కెప్టెన్సీ ఆఫర్స్ చాలా ఉన్నాయి. ఏయే ఫ్రాంచైజీలు రోహిత్ శర్మను తీసుకునేందుకు ఆసక్తిచూపుతున్నాయో మాకు తెలుసు. అయితే అతను మాత్రం సారథ్య బాధ్యతలు అప్పగించే జట్టులోకి మాత్రమే వెళ్లాలి.

**ఆర్‌సీబీ కన్విన్స్‌ చేయాలి..**

ఈ అవకాశాన్ని ఆర్‌సీబీ సద్వినియోగం చేసుకోవాలి. తమ జట్టు సారథ్య బాధ్యతలను స్వీకరించేలా రోహిత్ శర్మ ఒప్పించాలి. బ్యాటర్‌గా అతను భారీ స్కోర్లు చేయలేకపోవచ్చు. కానీ 40, 50లతో రాణించగలడు. అంతేకాకుండా తుది జట్టును ఎలా నిర్మించాలో రోహిత్ శర్మకు బాగా తెలుసు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2022 సీజన్ తర్వాత విరాట్ కోహ్లీ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకోగా.. ఫాఫ్ డుప్లెసిస్ ఆ జట్టును నడిపించాడు. అయితే అతని వయసు దృష్ట్యా ఆర్‌సీబీ అతన్ని రిటైన్ చేసుకోవడం సందేహంగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మను ఆర్‌సీబీ కొనుగోలు చేస్తే టైటిల్ నిరీక్షణకు తెరపడుతుందని కైఫ్ సూచించాడు. 'రోహిత్ శర్మతో ఆర్‌సీబీకి లాభం చేకూరుతోంది. 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరపడుతోంది. జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టడం ఎలాగో రోహిత్ శర్మకు బాగా తెలుసు. ఆటగాళ్ల భుజాలను తట్టి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టే సామర్థ్యం రోహిత్ శర్మకు ఉంది. అంతేకాకుండా తుది జట్టులో ఏ ప్లేస్‌లో ఎవరిని ఆడించాలనేది కూడా బాగా తెలుసు. ఆర్‌సీబీకి అవకాశం వస్తే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా ఎంచుకుంటుంది.'అని మహమ్మద్ కైఫ్ అన్నాడు.

## ఇండిపెండెన్స్ డే సందర్భంగా ‘ది ఢిల్లీ ఫైల్స్’



సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి ది తాష్కెంట్ ఫైల్స్, ది కాశ్మీర్ ఫైల్స్, ది వ్యాక్సిన్ వార్ వంటి అత్యంత ప్రశంసలు పొందిన చిత్రాలను రూపొందించిన తర్వాత, మరొక సంచలనమైన ప్రాజెక్ట్ ‘ది ఢిల్లీ ఫైల్స్’ కోసం పాన్ ఇండియా ప్రొడ్యూసర్ అభిషేక్ అగర్వాల్‌తో మరోసారి చేతులు కలిపారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు, బాక్సాఫీస్ విజయాన్ని అందుకున్న ‘ది కాశ్మీర్ ఫైల్స్’ తో పాటు జాతీయ అవార్డు గెలుచుకున్న కార్తికేయ 2, విమర్శకుల ప్రశంసలు పొందిన గూఢచారి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని నిర్మించిన అభిషేక్ అగర్వాల్ తన బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ‘ది ఢిల్లీ ఫైల్స్’ అనౌన్స్ మెంట్ నుంచి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. తాజాగా మేకర్స్ రెండు పార్ట్స్‌గా రూపొందుతున్న దిల్లీ ఫైల్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ది ఢిల్లీ ఫైల్స్ – ది బెంగాల్ చాప్టర్ 15 ఆగస్టు 2025న విడుదలవుతుందని వివేక్ వెల్లడించారు. సోషల్ మీడియాలో, వివేక్ రంజన్ అగ్నిహోత్రి విడుదల తేదీని అనౌన్స్ చేస్తూ ఢిల్లీ ఫైల్స్ – ది బెంగాల్ చాప్టర్ ఇంట్రస్టింగ్ పోస్టర్‌ను షేర్ చేశారు. “మార్క్ యువర్ క్యాలెండర్. ఆగస్టు 15, 2025. సంవత్సరాల రిసెర్చ్ తర్వాత, TheDelhiFiles పవర్ ఫుల్ కథ. చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని ప్రజెంట్ చేస్తూ బెంగాల్ చాప్టర్ – రెండు భాగాలలో మొదటిది – మీకు అందించడానికి మేము సంతోషిస్తున్నాము. RightToLife .” అని ట్వీట్ చేశారు. వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన సినిమా కోసం సమగ్రమైన సమాచారాన్ని సేకరించడానికి కేరళ నుండి కోల్‌కతా, ఢిల్లీ వరకు చాలా దూరం ప్రయాణించి విస్తృత పరిశోధనలు చేశారు.

## ‘శ్వాగ్’ ఎంటర్‌టైన్‌మెంట్ తో పాటు ఎక్స్ ట్రార్డినరీ ఎమోషన్ ఉంది: ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్



కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ ‘శ్వాగ్’. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**‘శ్వాగ్’ ఎలాంటి కథ ?**

శ్రీవిష్ణు అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్స్ అలాగే కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తున్నారు. ‘శ్వాగ్’లో ఎంటర్ టైన్మెంట్‌తో పాటు డిఫరెంట్ క్యారెక్టరైజేషన్స్ హైలెట్‌గా వుంటాయి. మొత్తం నాలుగు క్యారెక్టర్స్ చేస్తున్నారు. దాదాపు తొమ్మిది గెటప్స్‌లో ఆయన్ని ఆడియన్స్ చూడబోతున్నారు. ఎంటర్‌టైన్మెంట్ తో పాటు ఎక్స్ ట్రార్డినరీ ఎమోషనల్ మెసేజ్ వుంటుంది.

**డైరెక్టర్ హసిత్ గోలి గురించి ?**

హసిత్ గోలికి ఎక్స్ ట్రార్డినరీ రైటింగ్ స్కిల్ వుంది. ఆయన ఎంటర్ టైన్మెంట్ ని చాలా ఈజీగా రాస్తారు. శ్వాగ్ లో ఎమోషనల్ మెసేజ్ వున్న కంటెంట్ చేశారు. ఇలాంటి కథలు చాలా రేర్ గా వస్తాయి. ఇందులో సాలిడ్ మెసేజ్ వుంటుంది. జనరేషన్స్ లో మారుతూ వస్తున్న జెండర్ డామినెన్స్ ఇందులో చాలా ఇంట్రస్టింగ్ గా ప్రజెంట్ చేశారు హసిత్.

**ఇది నాలుగు తరాల కథ కదా.. ఎలాంటి స్క్రీన్ ప్లే వుంటుంది?**

డైరెక్టర్ ఈ కథని అందరికీ అర్థమయ్యే స్క్రీన్ ప్లేతో డిజైన్ చేశారు. స్క్రీన్‌ప్లే చాలా ఎంగేజింగా వుంటుంది. ఫస్ట్ హాఫ్‌లో క్యారెక్టర్స్‌ని ఎస్టాబ్లిస్ చేసే విధానం చాలా ఎంటర్‌టైనింగ్‌గా వుంటుంది. ఇంటర్వెల్ వరకూ థ్రిల్ అండ్ సర్ ప్రైజ్ ఫ్యాక్టర్ కంటిన్యూ అవుతుంది. మెయిన్ స్టోరీ రివిల్ అయిన తర్వాత ఇంటర్వెల్ నుంచి చాలా మంచి ఎమోషన్ వుంటుంది. మేము కమర్శియల్ తో పాటు కంటెంట్ బేస్డ్ సినిమాలూ చేస్తున్నాము. మా గూఢచారి, ఓ బేబీ, కార్తికేయ 2 ఎలాంటి సక్సెస్ ఇచ్చాయో స్వాగ్ కూడా అలా గుర్తుండిపోయే సినిమా అవుతుందనే నమ్మకం వుంది. కమల్ హాసన్ గారి ఇంద్రుడు చంద్రుడు, మైఖేల్ మదన్ కామరాజు ఈలాంటి క్యారెక్టరైజేషన్ లోని మ్యాజిక్ శ్వాగ్ లో వుంటుంది. శ్రీవిష్ణు అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్ చేస్తారు. హసిత్ చాలా అద్భుతంగా సినిమాని మలిచాడు.

## అక్టోబర్ 25న ‘రోటి కపడా రొమాన్స్’



‘హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్’ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం ‘రోటి కపడా రొమాన్స్’. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 25న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మా తలు మాట్లాడుతూ ‘నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళ వింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకె క్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్ మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్ప కుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది’ అన్నారు.

## ‘వేట్టయన్- ద హంటర్’... గ్రిప్పింగ్ యాక్షన్ ట్రైలర్

సూపర్‌స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం ‘వేట్టయన్– ద హంటర్’.టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. సుభాస్కరన్ నిర్మాత. దసరా సందర్భంగా అక్టోబర్ 10న వేట్టయన్ ద హంటర్‌ని రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ‘వేట్టయన్– ద హంటర్’ ట్రైలర్‌ని విడుదల చేశారు మేకర్స్. ఇన్‌స్టంట్‌గా సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది ట్రైలర్. ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు. కానీ, పోరంబోకులకు బాగా భద్రత ఉంది. ఇలాంటి మగ మృగాలను ఎన్‌కౌంటర్‌లో చంపేయాలి అని ట్రైలర్‌లో వినిపించే డైలాగులతో అక్కడ జరిగిన విషయ మేంటో సగటు ప్రేక్షకుడికి ఇట్టే అర్థమైపోతుంది. నేరస్తుడిని వెంటనే పట్టుకోవాలి. అందుకు ఏ యాక్షన్ అయినా తీసుకోండి....

ఇట్ వాజ్ ఎ బ్రూటల్ మర్డర్ సార్...

ఇదే క్రిమినల్ ఐడెంటిటీ అని ఏదీ ఐసోలేట్ చేసి చెప్పలేకపోతున్నాం సార్... మీరు లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయలేకపోతే అందరూ రిజైన్ చేసి వెళ్లిపోండయ్యా.. ఈ డైలాగులన్నీపోలీస్ డిపార్టుమెంట్‌లో రకరకాల సందర్భాలను కళ్లకు కడతాయి. రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన ‘వేట్టయన్– ద హంటర్’ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలో మంజు వారియర్, ఫాహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషారా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఆడియెన్స్‌కు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇవ్వటానికి సిద్ధమవుతోన్న ఈ పాన్ ఇండియా సినిమా తమిళ, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.






## “కలి”కు ప్రేక్షకులు తప్పకుండా విజయాన్ని అందిస్తారు

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా “కలి”. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో “రుద్ర క్రియేషన్స్” సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ – “కలి” సినిమా ఈవెంట్ కు హాజరవడం సంతోషంగా ఉంది. నాతో పాటు నరేష్ అన్న, ప్రియదర్శి, ఆకాష్ వీళ్లంతా ఈవెంట్ కు వచ్చారు. ప్రిన్స్ నాకు క్లోజ్ ఫ్రెండ్. డెడికేషన్ ఉన్న నటుడు. హీరోగా చేస్తూనే మంచి రోల్స్ వస్తే డీజే టిల్లు, స్కంధ లాంటి మూవీస్ లో సపోర్టింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నాడు. అలాంటి క్యారెక్టర్స్ తో ప్రిన్స్ కు మంచి గుర్తింపు వచ్చింది. నా మూవీస్ లో కూడా ప్రిన్స్ నటించాడు. ప్రిన్స్ ఈ సినిమా గురించి నాకు చాలా ఎగ్జైటింగ్ గా చెప్పాడు. మంచి కంటెంట్ ఉంటే తెలుగు ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. “కలి” సినిమాకు కూడా మన ఆడియెన్స్ సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నా. ప్రొడ్యూసర్ లీలా గౌతమ్ వర్మ, డైరెక్టర్ శివ శేషు, హీరోయిన్ నేహా మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు.

## “ఫణి” టైటిల్



టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమాకు ఫణి అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ థ్రిల్లర్ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై, ఏయు ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్‌లో నటిస్తు న్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయా ళంలో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. తాజాగా ఫణి సినిమా టైటిల్,ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం అమెరికాలోని డల్లాస్‌లో జరిగింది. ఫణి సినిమా టైటిల్ ను డాక్టర్ తోటకూర ప్రసాద్ లాంచ్ చేయగా,ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర బ్యానర్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుగొండ అతిథులుగా పాల్గొని ఫణి సినిమా టీమ్‌కు తమ బెస్ట్ విషెస్ అందించారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ కేథరీన్ ట్రెసా మాట్లాడుతూ – ఫణి మూవీ కథ విన్న వెంటనే ఈ మూవీ చేసానని చెప్పాను. కథ నన్ను అంతగా ఇంప్రెస్ చేసింది. నా కెరీర్‌లో చేస్తున్న ఛాలెంజింగ్ క్యారెక్టర్ ఇదేనని చెప్పగలను అన్నారు.



## “వీక్షణం” టీజర్

రామ్ కార్తీక్, కశ్వి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా “వీక్షణం”. ఈ చిత్రాన్ని పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై పి. పద్మనాభ రెడ్డి, అశోక్ రెడ్డి నిర్మిస్తున్నారు. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు మనోజ్ పల్లేటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న “వీక్షణం” సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా చిత్ర టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ – మా వీక్షణం మూవీకి సపోర్ట్ చేస్తూ వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. మా సినిమా టీమ్ లో సురేష్ కొండేటి జాయిన్ అయ్యాక నాకు కాన్ఫిడెన్స్ పెరిగింది. మూవీ తప్పకుండా అందరికీ రీచ్ అవుతుందని నమ్మకం మొద లైంది. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా మంచి మూవీకి తన సపోర్ట్ అందిస్తారు తమ్మారెడ్డి భరద్వాజ గారు. ఆయన మా టీజర్ లాంఛ్‌కు రావడం సంతోషంగా ఉంది. వీక్షణం సినిమా ప్రేక్షకులతో పాటు చిత్ర పరిశ్రమలోనూ మా అందరికీ మంచి గుర్తింపు తెస్తుందని ఆశిస్తున్నాం. ఈ సినిమాకు డీవోపీ సాయి, డైరెక్టర్ మనోజ్ రెండు కళ్లలాంటి వారు. ఇలాంటి బ్యూటిఫుల్ స్క్రిప్ట్ ఇచ్చినందుకు డైరెక్టర్ మనోజ్ కు థ్యాంక్స్ చెబుతున్నా. మా మూవీ నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన రెండు పాటలకు రెస్పాన్స్ బాగుంది. టీజర్ కూడా మీ అందరి ఆదరణ పొందుతోంది.

ఈ నెల 18న సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నాం అన్నారు.

## “రామ్ నగర్ బన్నీ” లాంటి కంప్లీట్ ఎంటర్ టైనర్ -‘ఆటిట్యూడ్ స్టార్’ చంద్రహాస్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా “రామ్ నగర్ బన్నీ”. విస్మయ శ్రీ , రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4వ తేదీన “రామ్ నగర్ బన్నీ” సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు ‘ఆటిట్యూడ్ స్టార్’ చంద్రహాస్

– రామ్ నగర్ బన్నీ సినిమా కంప్లీట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా నా డెబ్యూ మూవీ కావడం సంతోషంగా ఉంది. ఇలాంటి ఎంట్రీ



మరొకరికి దొరుకుందని అనుకోను. మరికొద్ది గంటల్లో సినిమా రిలీజ్ కు వస్తోంది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. అయితే సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందనే కాన్ఫిడెన్స్ మా టీమ్ అందరిలో ఉంది.

– నిన్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రామ్ గోపాల్ వర్మ నా గురించి హీరో క్వాలిటీస్ అన్నీ ఉన్నాయని చెప్పడం సంతోషంగా ఉంది. అలాగే మా “రామ్ నగర్ బన్నీ” సినిమా చూసి మీకు నచ్చకుంటే నాకు మీ టికెట్ ఫొటోతో ఇన్ స్టా ద్వారా చెప్పండి మీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాను. సినిమా మీద నమ్మకంతోనే అలా అన్నాను.


– “రామ్ నగర్ బన్నీ” సినిమాలో నేను సూపర్ హీరోలా కనిపించను. ఒక సాధారణ యువకుడిగానే కనిపిస్తా. నేను తిట్లు తింటాను, అవమానాలు ఎదుర్కొంటాను. రకరకాల జాబ్స్ చేస్తాను. కొన్నిసార్లు జాబ్ లెస్‌గా ఉంటాను. అన్నిరకాల ఎమోషన్స్ చేసే అవకాశం ఈ చిత్రంలో కలిగింది.

– “రామ్ నగర్ బన్నీ” సినిమాను సకుటుంబంగా ఫ్యామిలీ ఆడియెన్స్ వెళ్లి చూడొచ్చు. ఒక పాటలో ముద్దు సీన్స్ ఉండేవి. అయితే అవి సెన్సార్ లో కట్ చేయించాం. కిస్సింగ్ సీన్స్ సినిమాలో ఉండవు. నలుగురు హీరోయిన్స్ ఉన్నారు మా మూవీలో. వాళ్ల క్యారెక్టర్స్‌కు పర్ ఫార్మెన్స్ పరంగా మంచి స్కోప్ ఉంటుంది. అలాగే వాళ్లు అందంగా కనిపిస్తారు. నలుగురు హీరోయిన్స్ ను కథానుసారమే మా మూవీలో తీసుకున్నాం.

– “రామ్ నగర్ బన్నీ” సినిమాను మా నాన్న ప్రభాకర్ ప్రొడ్యూస్ చేశారు. ముందు నేను వద్దనే అన్నాను. ప్రొడక్షన్ రిస్క్ ఉంటుంది. అయితే ఈ కథను మనం అనుకున్నట్లు బాగా చేయాలంటే మనమే ప్రొడ్యూస్ చేయాలని నాన్న ముందుకొచ్చారు. నాన్న ఈ సినిమాలో ఓ చిన్న రోల్ చేశారు. ఆ టైమ్‌కు ఆర్టిస్టు అందుబాటులో లేకుంటే నేనే చేస్తా అని నాన్న అన్నారు.

## ‘HIT: The 3rd Case లో హీరోయిన్ గా శ్రీనిధి శెట్టి

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని తన 32వ మూవీ HIT: The 3rd Caseలో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ ని పోషిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్న యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. ఈ సిని మాలో నాని సరసన హీరోయిన్‌గా కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి నటిస్తోంది. సినిమాలో ఆమె పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. వైజాగ్‌లో జరుగు తున్న షెడ్యూల్‌లో శ్రీనిధి శెట్టి షూట్‌లో జాయిన్ అయింది. ప్రస్తుతం, టీమ్ లీడ్ పెయిర్– నాని, శ్రీనిధి శెట్టికి సంబంధించిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. హిట్ ఆఫీసర్‌గా నాని క్యారెక్టర్‌ని పరిచయం చేసిన గ్రిప్పింగ్ గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. నాని మేకోవర్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ సర్ ప్రైజ్ చేసింది.



## “లవ్ రెడ్డి” టీజర్ లాంచ్

గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్, బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లవ్ రెడ్డి. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరో హీరోయిన్లు గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని అక్టోబర్ 18న థియేటర్స్ లో విడుదల కాబోతోంది. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఆంధ్ర కర్ణాటక బాడర్ లో జరిగే స్వచ్ఛమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో స్మరన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. సునంద బి.రెడ్డి, హేమలత రెడ్డి, రవీందర్ జి, మదన్ గోపాల్ రెడ్డి, నాగరాజ్ బీరప్ప, ప్రభంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి నిర్మాతలుగా సుమ, సుస్మిత, హరీష్, బాబు, రవి కిరణ్, జకరియా సహా నిర్మాతలుగా ఈ సినిమాను నిర్మించారు. తాజాగా చిత్ర యూనిట్ లవ్ రెడ్డి టీజర్ ను విడుదల చేశారు. టీజర్ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. డైరెక్టర్ స్మరన్ మాట్లాడుతూ... లవ్ రెడ్డి సినిమా ఇంతవరకు వచ్చింది అంటే అందుకు కారణం హీరో అంజన్ రామచంద్ర, మా మధ్య చాలా జర్నీ ఉంది, మేము కలిసి షార్ట్ ఫిలిమ్స్ చేశాము, ఇప్పుడు సినిమాతో మీ ముందుకు వస్తున్నాను, హీరోయిన్ శ్రావణి చాలా బాగా నటించింది, అందరూ కష్టపడి చేసిన సినిమా ఇది, సన్నీ సంగీతం, వరప్రసాద్ కెమెరా వర్క్ బాగుంది, అలాగే మోహన్ చారి, అస్కర్ ఆలీ ఈ సినిమాకు కెమెరామెన్స్ గా వర్క్ చేశారు, ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వర రావు సపోర్ట్ మర్చిపిలేనిది, మైత్రి వారు మా సినిమాను రిలీజ్ చెయ్యడం సంతోషంగా ఉందని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044